

నేడు మెగా రక్తదాన శిబిరం

లింగంపేట, జనవరి 15(ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలో హైకోర్టు న్యాయమూర్తి మోహిన్ హైమద్‌ఖాద్రీ ఫాంహౌస్‌లో గురువారం మెగా రక్తదాన శిబిరం, వాహన భద్రతపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఎల్లారెడ్డి సీఐ శ్రీనివాస్‌నాయక్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎస్పీ శ్రీనివాస్, డీఎస్పీ శ్రీనివాస్ హాజరవుతున్నట్లు తెలిపారు. రక్తదానం చేయాలనుకునే యువతి, యువకులు హాజరు కావాలని కోరారు. రోడ్డు ప్రమాదాల నివారణకు న్యాయవాది మోహిన్ హైమద్‌ఖాద్రీ అవగాహన చేపట్టడంతో పాటు 201 హెల్మెట్‌లను ఉచితంగా పంపిణీ చేయనున్నట్లు వివరించారు.



నేటి నుంచి.. రైతు భరోసాకు సర్వే!

కామారెడ్డి, జనవరి 15(ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వం రైతుభరోసా పథకాన్ని అమలు చేసేందుకు ఇప్పటికే మార్గదర్శకాలను జారీ చేసిన విషయం తెలిసిందే. ఈ నెల 26 నుంచి ఈ పథకాన్ని అమలు చేసేందుకు ప్రభుత్వం ఏర్పాట్లు చేస్తోంది. అయితే సాగులో ఉన్న వ్యవసాయ భూములకు మాత్రమే రైతుభరోసా పథకం కింద రైతులకు పెట్టుబడి సాయాన్ని అందిస్తామని వ్యవసాయేతర భూములకు ఇవ్వబోమని భూమాత పోర్టల్‌లో నమోదై ఉన్న వ్యవసాయ భూములకు పెట్టుబడి సాయం అందించేందుకు మార్గదర్శకాలను జారీ చేసింది. ఈ నేపథ్యంలో వ్యవసాయ, వ్యవసాయేతర భూముల గుర్తింపునకు జిల్లా అధికార యంత్రాంగం సన్నాహాలు చేస్తోంది. గురువారం నుంచి వ్యవసాయేతర భూముల గుర్తింపునకు క్షేత్రస్థాయిలో వ్యవసాయ, రెవెన్యూ శాఖల అధికారులు సర్వే చేపట్టనున్నారు. ఈ సర్వే ఈనెల 20వ తేదీ వరకు నిర్వహించి సాగుకు యోగ్యం కాని భూములను గుర్తించనున్నారు. జిల్లా వ్యాప్తంగా 104 వ్యవసాయ క్లస్టర్‌లు ఉన్నాయి. వీటి పరిధిలో సుమారు 5.22 లక్షల ఎకరాలకు పైగా సాగు భూములు ఉన్నాయి. ఇందులో ఎంతమేర సాగులో ఉన్నవి, సాగుకు యోగ్యంగా లేనివి భూములు ఈ సర్వే ద్వారా గుర్తించనున్నారు.

సర్వేకు కార్యాచరణ

గత బీఆర్‌ఎస్ ప్రభుత్వంలో రైతుబంధు సాయాన్ని ఎడాపెడ అందజేశారు. భూములు ఉన్న ప్రతీ వారికి సహాయం అందింది. గత ప్రభుత్వం 2023-24 వానాకాలం సీజన్‌లో రైతుబంధు పథకం ద్వారా 2.99లక్షల మంది రైతులకు రూ.261 కోట్లు యాసంగి సీజన్‌లో 2.88 లక్షల మంది రైతులకు రూ.260 కోట్లు పెట్టుబడి సాయం రైతుల బ్యాంకు ఖాతాలో జమచేసింది. ఇందులో వ్యవసాయేతర భూములతో పాటు నివాస స్థలాలకు సైతం వర్తింపజేసిందనే ఆరోపణలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం సాగుకు యోగ్యమైన భూములకు మాత్రమే రైతుభరోసా వర్తింపజేయాలని నిర్ణయించింది. ఇందులో భాగంగా సాగులో లేని భూములను గుర్తించేందుకు సర్వే చేయనున్నారు. గ్రామ పంచాయతీ, మున్సిపల్, ఆర్ అండ్ బీ, నీటి పారుదలశాఖల నుంచి నివేదికల ఆధారంగా సాగులోలేని భూములతో పాటు వాణిజ్య అవసరాలకు వినియోగిస్తున్న సర్వే నెంబర్లను పరిశీలించనున్నారు. భూ భారతి పోర్టల్‌లోని సర్వే నెంబర్‌ల వారీగా భూములను పరిశీలిస్తారు. ఈ సర్వేలో ఏఈవోతో పాటు రెవెన్యూ నుంచి సీనియర్ అసిస్టెంట్, రెవెన్యూ పరిశీలకుడు ఉంటారు.

జిల్లాలో సుమారు 5.22 లక్షల ఎకరాల్లో సాగు విస్తీర్ణం

జిల్లాలోని 25 మండలాల పరిధిలో మొత్తం 104 వ్యవసాయ క్లస్టర్‌లు ఉన్నాయి. ఈ వ్యవసాయ క్లస్టర్‌ల పరిధిలో సుమారు 5.22లక్షల ఎకరాల్లో సాగు భూములు ఉండగా ఈ భూములకు గత ప్రభుత్వం రైతుబంధు వర్తింపజేస్తూ వచ్చింది. ఒక్కో క్లస్టర్ పరిధిలో 5 నుంచి 10వేల ఎకరాల వరకు సాగు భూములు ఉన్నాయి. వీటి పరిధిలో 5 రోజుల పాటు సాగులో లేని భూములను గుర్తించేందుకు నేటి నుంచి సర్వే చేపట్టనున్నారు. అయితే సమయం తక్కువగా ఉండడం సర్వే చేసేందుకు పూర్తిస్థాయిలో సిబ్బంది లేకపోవడంతో గడువులోగా వ్యవసాయేతర భూములను గుర్తించడం సాధ్యమేనా అని రెవెన్యూ, వ్యవసాయశాఖలలో ప్రశ్నలు వెల్లువెత్తుతున్నాయి.

- నాలుగు రోజుల పాటు క్షేత్రస్థాయిలో పర్యటించనున్న అధికారులు
- వ్యవసాయేతర భూముల గుర్తింపునకు చర్యలు
- సాగులో ఉన్న భూములకే రైతుభరోసాను ప్రకటించిన ప్రభుత్వం
- ఈనెల 26 నుంచి అమలు చేసేందుకు సన్నాహాలు
- జిల్లా వ్యాప్తంగా మొత్తం 104 వ్యవసాయ క్లస్టర్‌లు
- క్లస్టర్‌ల పరిధిలో 5.22లక్షల ఎకరాల్లో సాగు భూములు

సాగులో లేని భూములను తేల్చేందుకు శాటిలైట్ సర్వే

రాళ్లు, రప్పలు, కొండలు, గుట్టలు, స్థిరాస్తి వెంచర్లు, నివాస, పారిశ్రామిక, వాణిజ్య అవసరాలకు ఉపయోగించే భూములు, నాలా మార్పిడి చేసినవి, వివిధ ప్రాజెక్టులకు ప్రభుత్వం సేకరించిన, వ్యవసాయ యోగ్యం కాని భూములకు రైతుభరోసా వర్తించదు. దీనికి సంబంధించి రెవెన్యూ అధికారులు గ్రామాల వారీగా సమాచారం సేకరించనున్నారు. గత ప్రభుత్వంలో పరిశ్రమలు, స్థిరాస్తి భూములు, ప్రభుత్వం సేకరించిన భూములకు సైతం రైతుబంధు అందడంతో కోట్లాది రూపాయలు దుర్వినియోగం అయ్యాయి. ఈ సారి ఆ పరిస్థితి ఉండబోవడం లేదు. రైతుభరోసా పథకం అమలుకు ప్రభుత్వం సాగులోలేని భూముల లెక్కలు తేల్చేందుకు సర్వే, శాటిలైట్ మ్యాపింగ్‌ను ఆధారం చేసుకోనుంది. ఈ కారణంగా జిల్లాలోని మండలాల్లో సాగులో ఉన్నవి, లేనివి తేటతెల్లం అవుతాయి. దీనితో పాటు రైతుభరోసా వర్తింపజేయాలంటే తమ భూములు సాగుకు యోగ్యమైనవని సాగులో ఉన్నాయని రైతుల నుంచి వివరాలు సేకరించనుంది. రైతుభరోసా ఏ భూములకు రాదో వివరించేందుకు రెవెన్యూ అధికారులు గ్రామసభలను నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు.

ఘనంగా సంక్రాంతి వేడుకలు

- ఇంటి ముందు రంగుల హరివిల్లులు
- పతంగులు ఎగురవేస్తు ఉత్సాహంగా గడిపిన యువకులు
- ఇంటింటా మహిళల నోములు

కామారెడ్డి టౌన్, జనవరి 15(ఆంధ్రజ్యోతి): జిల్లాలోని వివిధ మండల కేంద్రాలు, ఆయా గ్రామాలతో పాటు కామారెడ్డి జిల్లా కేంద్రంలో మంగళ, బుధవారాల్లో సంక్రాంతి, కనుమ వేడుకలను ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. ఇంటి ముంగిళ్లను శుభ్రపరిచి రంగురంగులతో చూడ ముచ్చటగా ముగ్గులు వేశారు. ముగ్గులపై గొబ్బెమ్మలను పెట్టి పూజలు నిర్వహించారు. పట్టణంలోని విద్యానగర్, శాంతి థియేటర్ రోడ్డు, పంచముఖి హనుమాన్ కాలనీ, గాంధీనగర్ కాలనీ, అశోక్‌నగర్, ఎన్‌జీవోఎస్ కాలనీ, వివేకానంద కాలనీ, శ్రీరాంనగర్ కాలనీ, సైలాన్ బాబా కాలనీ, బతుకమ్మ కుంట, గడిరోడ్డు, పాంచ్ చౌరస్తా, సరోజినీదేవి రోడ్డు, వీక్లీ మార్కెట్, జేపీఎన్ రోడ్డు, సిరిసిల్లా రోడ్డు, సుభాష్ రోడ్డు, పెద్ద బజార్, గొల్లవాడ, అజంపూర, బడా కసాబ్ గల్లీ, కాకతీయనగర్, పెద్దబజార్, ముదాంగల్లీ, గడిరోడ్డు, భారత్‌రోడ్, రాంమందిర్, గాంధీగంజ్, అయ్యప్పనగర్, ఆర్‌బీ నగర్, హౌజింగ్ బోర్డు కాలనీ, గుమస్తా కాలనీ, బీడీ వర్కర్స్ కాలనీ, డ్రైవర్స్ కాలనీ, ఇందిరానగర్, రాజీవ్‌నగర్ కాలనీల్లో మహిళలు ఇళ్ల ముందర వేకువ జామున రంగురంగుల ముగ్గులు వేసి సంక్రాంతి వేడుకలు జరుపుకున్నారు. ఆయా కాలనీల్లోని మహిళలు కుటుంబ సమేతంగా కాలనీల్లోని దేవాలయాలకు వెళ్లి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఇంటి గడపలపై రేగుపండ్లు, నవధాన్యాలు పెట్టి పండుగను జరుపుకున్నారు. పిండి వంటలు చేసుకుని భోజనాలు చేశారు. చిన్నారులు, యువకులు, మహిళలు పతంగులను ఎగురవేసి ఆనందోత్సవాలు జరుపుకున్నారు. ఇళ్లలో మహిళలు ఆయా రకాల వస్తువులతో నోములు నోచుకున్నారు. ముత్తైదువులను ఇళ్లలోకి పిలుచుకొని పసుపు, బొట్టును సమర్పించుకున్నారు. అలాగే ఇంట్లో పసుపు కుంకుమతో అందంగా అలంకరించిన స్థలంలో ఆవుపేడతో గొబ్బెమ్మలు చేసి నవధాన్యాలు, కూరగాయలు పెట్టి సంప్రదాయ బద్ధంగా ఆవు పాలను పొంగించారు.



కామారెడ్డిలో గంగిరెద్దుల భిక్షాటన



కామారెడ్డిలో ముగ్గులు వేస్తున్న మహిళలు



భిక్కనూరులో పతంగులను ఎగురవేస్తున్న యువకులు

గొంతును కోసిన చైనా మాంజ

- తీవ్ర రక్తస్రావంతో ఆసుపత్రిలో యువకుడి చేరిక
- గొంతుకు దాదాపు 30 కుట్లు



గాయపడిన జావేద్


కామారెడ్డి టౌన్, జనవరి 15 (ఆంధ్రజ్యోతి): చైనా మాంజ వాడొద్దు.. అమ్మ వద్దని.. ప్రజల, పక్షుల ప్రాణాలకు హాని కలిగిస్తుందని పోలీసులు హెచ్చరిస్తు అమ్మకాలు జరిపిన కొందరిపై కేసులు నమోదు చేసినా అటు వ్యాపారాలు అమ్మకాలు ఆపలేదు.. ఇటు ప్రజలు వినియోగించకుండా ఆగలేదు.దీంతో పోలీసులు హెచ్చరించినట్లుగానే చైనా మాంజ చేసిన గాయానికి ఓ యువకుడు ప్రాణాపాయ స్థితికి చేరుకునే పరిస్థితి ఏర్పడింది. కామారెడ్డి జిల్లా కేంద్రంలోని సైలానీబాబా కాలనీకి చెందిన జావేద్ అనే యువకుడు బుధవారం ఉదయం తన ఇంటి వద్ద నుంచి నిజాంసాగర్ చౌరస్తా మీదుగా హౌజింగ్ బోర్డు కాలనీ వైపునకు బైక్‌పై వెళ్తుండగా మార్గమధ్యలో చైనా మాంజ మెడకు చుట్టుకోవడంతో గొంతు కోసుకుపోయింది. దీంతో తీవ్ర రక్తస్రావం కావడంతో స్థానికులు వెంటనే అతడిని ఆసుపత్రికి తరలించారు. ప్రాణాపాయం తప్పినా దాదాపు 30 కుట్ల వరకు పడ్డాయి. మరికొన్ని చోట్ల చిన్నారులకు, యువకులకు చేతులకు గాయాలయ్యాయి.



శ్రీకాంత్‌రెడ్డికి చెరుకు రసం ఇచ్చి దీక్షను విరమింపజేస్తున్న రైతులు

ఆమరణ నిరాహార దీక్ష విరమణ

కామారెడ్డి టౌన్, జనవరి 15(ఆంధ్రజ్యోతి): కామారెడ్డి మున్సిపల్ పరిధిలో చేపట్టే మాస్టర్‌ప్లాన్‌ను పూర్తిస్థాయిలో రద్దు చేయాలని గత రెండు రోజులుగా ఆమరణ నిరాహార దీక్ష చేపట్టిన శ్రీకాంత్‌రెడ్డికి చెరుకు రసం ఇచ్చి రైతులు దీక్ష విరమింపజేశారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 15 నెలలు గడుస్తున్నా మాస్టర్ ప్లాన్‌పై స్పష్టమైన ప్రకటన చేయడం లేదని అన్నారు. దీంతో చాలా మంది రైతుల్లో ఇండస్ట్రియల్, గ్రీన్‌జోన్లపై ఎన్నో సందేహాలు ఉన్నాయని వాటిని వెంటనే నివృత్తి చేసేందుకు తగిన విధంగా ప్రభుత్వం స్పందించాలని అన్నారు. లేకుంటే ఈనెల 19 నుంచి 26 వరకు ఆయా గ్రామాల్లో సమావేశాలు నిర్వహించి భవిష్యత్తు కార్యాచరణ ప్రకటిస్తామని తెలిపారు. ఈ విషయంపై ఎమ్మెల్యే వెంకట రమణారెడ్డి, ప్రభుత్వ సలహాదారుడు షబ్బీర్‌అలీ, ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్‌మోహన్‌లను సైతం కలిసి చర్చిస్తామని తెలిపారు.



కళ్యాణి రిజర్వాయర్



కళ్యాణి రిజర్వాయర్ నుంచి నిజాంసాగర్ ప్రధాన కాలువలోకి వెళ్లే కాలువ

పేరుకే రిజర్వాయర్..!

- సాగునీటి కోసం మంజీరావుపల్లి వెంట ఉన్నగ్రామాల రైతుల అధోగతి
- రిజర్వాయర్లలో నీటి నిల్వల మాట దేవుడెరుగు
- వర్షాకాలంలో కళ్యాణి రిజర్వాయర్ నుంచి నిజాంసాగర్ ప్రధాన కాలువలోనికి 500 క్యూసెక్కుల వరద నీరే మళ్లింపు
- ఈ పథక నిర్మాణానికి దాదాపు రూ.400 కోట్లు వచ్చినా 40 ఎకరాలకు నీరు అందించని కళ్యాణి వరద మళ్లింపు పథకం

నిజాంసాగర్, జనవరి 15 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వం దాదాపు రూ.400 కోట్లు ఖర్చు చేసి నిర్మాణం చేపట్టిన కళ్యాణి రిజర్వాయర్ 40 ఎకరాలకు కూడా సాగునీరు అందించలేక పోతోంది. అప్పట్లో ప్రభుత్వం ఏ లక్ష్యంతో పథకాన్ని ప్రవేశ పెట్టారో అనేది ప్రశ్నార్థకంగా మారింది. తెలుగుదేశం ప్రభుత్వంలో కీలకమైన ఉమ్మడి జిల్లాల శాసనసభ్యులు ప్రస్తుత బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి కళ్యాణి వరద మళ్లింపు పథకానికి రూపకర్తలు చేసి అప్పట్లో ప్రభుత్వానికి నివేదిక పంపారు. తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో కళ్యాణి రిజర్వాయర్ వరద మళ్లింపు పథకానికి 400 కోట్ల రూపాయలు వెచ్చించి పనులను చేపట్టేందుకు 1996లో శ్రీకారం చుట్టారు. మంజీరా ఉపనదిపై ఎల్లారెడ్డి నియోజకవర్గంలోని తిమ్మానగర్ శివారులో కళ్యాణి రిజర్వాయర్‌ను నిర్మాణం చేపట్టారు. మంజీరా ఉప నదిలోనికి వర్షాకాలంలో కురిసిన వర్షాలకు వచ్చే నీటిని నిజాంసాగర్ ప్రాజెక్టు ప్రధాన కాలువలోనికి వరద నీటిని మళ్లించేందుకే ఈ పథక లక్ష్యంగా అప్పట్లో ప్రభుత్వం ఎంచుకుంది. కానీ ఈ రిజర్వాయర్ ద్వారా 40 ఎకరాలకు కూడా సాగునీరు అందించాలని లక్ష్యాన్ని కూడా నెరవేర్చలేకపోయారు. మంజీరా ఉపనది ఎగువ ప్రాంతాల నుంచి వచ్చే భారీ వరద నీటిని నిజాంసాగర్ ప్రధాన కాలువలోనికి మళ్లించడమే కాకుండా కళ్యాణి రిజర్వాయర్ వరద గేట్లనెత్తి మంజీరా నదిలోనికి భారీ వరద నీరు వదిలి వదులుతున్నారు. ఈ రిజర్వాయర్‌లో నీటి సామర్థ్యాన్ని నిలువ చేయలేకపోవడంతో ఎల్లారెడ్డి నియోజకవర్గంలోని ఎల్లారెడ్డి మండలం తిమ్మానగర్, కళ్యాణి, అన్నాసాగర్ గ్రామాల రైతులకు ఈ రిజర్వాయర్ ద్వారా సాగు నీటిని అందించలేకపోయారు. మంజీరా ఉపనదిపై ఈ గ్రామాల రైతులు దాదాపు వెయ్యి ఎకరాల భూముల్లో ప్రతీ ఏటా వర్షాకాలం యాసంగిలో సాగు చేసుకుంటున్నా సాగునీటి తిప్పలు తప్పడం లేదు. రైతులు బోరుబావుల పైనే ఆధారపడాల్సి వస్తోంది. తిమ్మానగర్ గ్రామ శివారులో లక్షలు వెచ్చించి నిర్మాణం చేపట్టిన కళ్యాణి రిజర్వాయర్ ఏ ఒక్క గ్రామానికి కూడా నీరు అందించలేకపోవడంతో రైతులు వాపోతున్నారు. నిజాంసాగర్ ప్రాజెక్టు నుంచి ఉమ్మడి నిజామాబాద్ జిల్లాకు ప్రతీ ఏటా వర్షాకాలంతో పాటు యాసంగి సాగుకు నీటిని విడుదల చేస్తుంటారు. ప్రధాన కాలువ వెంట వెళ్లే నీటిని కళ్యాణి రిజర్వాయర్‌లోనికి మళ్లించి ఉపనది వెంట ఉన్న రైతులకు ఊరట కలిగించాలని ఆలోచన కూడా పాలకులకు లేకుండా పోవడం విశేషం. నిజాంసాగర్ ప్రాజెక్టు నిర్మాణం చేపట్టి 90 సంవత్సరాలు గడుస్తూనే ఉంది. ఈ ప్రాజెక్టు అప్పట్లో ఉమ్మడి నిజామాబాద్ జిల్లాల రైతాంగానికి సాగునీరు అందించి నిజామాబాద్ జిల్లాలో సిరులు పండించే ధాన్యాగారంగా పేరు ప్రఖ్యాతి గాంచిన నిజాంసాగర్ ప్రాజెక్టు అని చెప్పవచ్చు. వర్షాకాలంలో కురిసిన వర్షాలకు కళ్యాణి రిజర్వాయర్‌లో అంతంత మాత్రంగానే నీటి నిలువలు ఉంటాయే తప్ప యాసంగి సాగుకు లిఫ్టు పద్ధతుల ద్వారా నీటిని వినియోగించుకునే దాఖలాలు కొసమెరుపు. ప్రభుత్వాలు, పాలకులు మారుతున్నా నిజాంసాగర్ ప్రాజెక్టు ఆయకట్టు పూర్తిస్థాయిన నీరందించే ఆలోచనలు లేకపోవడం పట్ల సర్వ త్రా నిరసనలు వ్యక్తమవుతున్నాయి. కళ్యాణి రిజర్వాయర్ పరిధిలోని అన్నాసాగర్ తిమ్మారెడ్డి, కళ్లెంపేట గ్రామాల రైతులు సాగు నీరు కష్టాలు ఎదుర్కొంటున్నా ప్రభుత్వాలు, పాలకులు పట్టింపు లేనట్లుగా వ్యవహరిస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఎల్లారెడ్డి నియోజకవర్గంలోని నాగిరెడ్డిపేట మండలం పరిధిలో ఉన్న పోచారం ప్రాజెక్టు నుంచి ఈ గ్రామాలకు ఏ జోన్, బీ జోన్ పద్ధతుల ప్రకారంగా సాగునీరు అందించాలని లక్ష్యం కాగా ఆ ప్రాజెక్టులు ఆశించడం మేరకు సాగునీరు నిలువలు లేకపోవడంతో రైతులు చెరువు కుంటలు, బోరుబావులపైనే ఆధారపడాల్సి వస్తోంది. పేరుకే కళ్యాణి రిజర్వాయర్ నిర్దేశించిన ఆయకట్టు లేనేలేదని రైతులు వాపోతున్నారు. నిజాంసాగర్ ప్రాజెక్టులో నీటి సామర్థ్యం కాలక్రమేనా తరిగిపోయిన కారణంగానే 1996లో తెలుగుదేశం ప్రభుత్వం కంటి తుడుపుగా కళ్యాణి, సింగీతం రిజర్వాయర్ల నిర్మాణాలను చేపట్టి ప్రధాన కాలువలోనికి వరద నీటిని మళ్లిస్తున్నారు. ఈ వరద ద్వారా నిజాంసాగర్ ప్రధాన కాలువ వెంట ఉన్న చెరువు, కుంటలను నింపుకొని ముందస్తుగా వరిపైరును వేసుకుంటూనే ఉన్నారు. నిజాంసాగర్ ప్రాజెక్టు నుంచి వర్షాకాలంలో ఆయకట్టుకు ఒకటి, రెండు విడతలుగానే నీటిని వదులుతున్నారు. యాసంగిలో 1.35వేల ఎకరాలకు సాగునీరు అందించేందుకు నీటిపారుదల శాఖ ప్రణాళిక రూపొందించిన విషయం విధితమే. నిజాంసాగర్ ప్రాజెక్టు నుంచి గత డిసెంబరు నెల 13వ తేదీ నుంచి ఇప్పటి వరకు మూడు విడతలుగా నీటిని విడుదల చేస్తూనే ఉన్నారు. కళ్యాణి రిజర్వాయర్‌కు ఉన్న నిజాంసాగర్‌కు వరద మళ్లింపు కాలువను నిర్మాణం చేపట్టారు. ఈ కాల్వకు దాదాపు 1500 ఎకరాలకు సాగునీరు అందించేందుకు 1999లోని డిస్ట్రిబ్యూటర్ నిర్మాణం చేపట్టారు. కానీ డిస్ట్రిబ్యూటర్ సాగు కాలువను నిర్మాణం చేపట్ట లేకపోయారు. ఈ డిస్ట్రిబ్యూటర్‌ను నమ్ముకున్న రైతులకు ఏళ్ల నుంచి నిరాశగానే మిగిలిపోతుంది. డిస్ట్రిబ్యూటర్ నిర్మాణం చేపట్టినా ఇప్పటికీ నీటిపారుదల శాఖ అధికారులు పూర్తిచేసేందుకు ప్రణాళిక రూపొందించలేకపోవడం పట్ల సర్వత్రా నిరసనలు వ్యక్తమవుతున్నాయి. ఆనాడు సాగునీటి ఇబ్బందులు ఎదుర్కోకుండానే కళ్యాణి, సింగీతం రిజర్వాయర్ల నిర్మాణం చేపట్టినా ఫలితం శూన్యమే. ఇప్పటికైనా పాలకులు, అధికార యంత్రాంగం స్పందించి కళ్యాణి రిజర్వాయర్ పరిధిలో ఉన్న గ్రామాలకు రిజర్వాయర్ నీటి నిలువలు ఉంచే విధంగా నిజాంసాగర్ ప్రధాన కాల్వ నీటిని రిజర్వాయర్‌లోకి మళ్లించి రైతాంగానికి సాగునీరు అందించేందుకు చర్యలు చేపట్టాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

ఘనంగా సంక్రాంతి సంబరాలు


పాలు పొంగిస్తున్న రైతులు


గాలి పటాలు ఎగురవేస్తున్న చిన్నారులు


ఆర్మూర్ సంక్రాంతి వేడుకల్లో వాయినాలు ఇచ్చుకుంటున్న మహిళలు


ఆర్మూర్‌లో విజేతకు బహుమతిని అందజేస్తున్న ఎమ్మెల్యే రాకేష్‌రెడ్డి

మద్నూర్,జనవరి 15(ఆంధ్రజ్యోతి): మూడు రోజులపాటు జరిగిన సంక్రాంతి వేడుకలు ఉమ్మడి మద్నూర్ మండలంలో ఘనంగా సంబురంగా జరుపుకున్నారు. సూర్యుడు మకర రాశిలోకి ప్రవేశించిన ఉత్తరాయణ పుణ్యకాలాన్ని మకర సంక్రాంతిగా పాటించారు. సూర్యుడు దక్షిణం నుంచి ఉత్తమ వైపు తిరగడమే దీని ప్రత్యేకత. భోగి భోగ భాగ్యాలకు, సంక్రాంతి సంపదకు, కనుమ కలిమికి చిహ్నముగా చెప్పే మూడు రోజుల పండుగ సోమవారం నుంచి బుధవారం వరకు ఘనంగా జరుపుకున్నారు. మంగళవారం మకర సంక్రాంతి సంక్రమణం లక్ష్మీదేవి ఆగమనానికి సంకేతంగా రైతులు తమ జొన్న చేలల్లో జొన్న కర్రలతో గుడిని ఏర్పాటు చేసి అందులో లక్ష్మీదేవికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. గుడికి ఎదురుగా పిడకలతో మంటను తయారుచేసి దానిపై కొత్త కుండలో పాలు పొంగించి సంబరాలు జరుపుకున్నారు.జొన్నచేల్లలో తమ ఇరుగు పొరుగువారు స్నేహితులతో పాటు బంధువులతో వనభోజనాలు చేసుకున్నారు. సాయంత్రం నువ్వులు బెల్లంతో కలిపిన పదార్థాన్ని ఇంటింటికి పంచుతూ సంక్రాంతి శుభాకాంక్షలు తెలుపుకున్నారు. చిన్నారులు సాయంత్రం గాలిపటాలతో సందడి చేశారు. చివరి రోజైన బుధవారం కనుమ పండుగ జరుపు కున్నారు. మూరోజు కనుమతో, సంక్రాంతి సంబురాల పండుగ ముగిసింది.

కమ్మర్‌పల్లి: సంక్రాతి పర్వదినాన్ని పేరస్కరించుకుని మంగళవారం స్థానిక గ్రామాభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో గ్రామ మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఆకర్షనీయంగా నిలిచిన ముగ్గులను ఎంపిక చేసి విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో న్యాయనియనిర్ణేతగా కవి రచిత్రి మగ్గిడి లక్ష్మి,వీడీసీ అధ్యక్షుడు బోగ రామస్వామి, కోశాధికారి బుచ్చిమల్లయ్య, బెజగం గంగాధర్, కమిటీ పాలకవర్గ సభ్యులు పాల్గొన్నారు.

ముప్కాల్: ముప్కాల్, బాల్కొండ మండలాల్లో ఆయా గ్రామాల్లో మకర సంక్రాంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. మహిళలు చేసిన పిండి వంటలు ఘుమఘుమలాడాయి. ఉదయం నుంచి సంక్రాంతి పర్వదినం సందర్భంగా ప్రజలు ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. మండలంలోని ఆయా గ్రామాల్లో ఇంటి ముందు రంగురంగుల ముగ్గులు వేసి బొబ్బెమ్మలు పెట్టారు. సంక్రాంతి పండగ సందర్భంగా మహిళలు నోములు ఇచ్చి పుచ్చుకున్నారు. యువకులు గాలిపటాలు ఎగురవేస్తూ ఉత్సహంగా గడిపారు.

కోటగిరి: కోటగిరి ఉమ్మడి మండలంలో రెండు రోజుల పాటు సంక్రాంతి సంబరాలు ఘనంగా జరుపుకున్నారు. మంగళవారం సంక్రాంతి పండుగను పురస్కరించుకుని ఇళ్ల ముందు రంగురంగుల ముగ్గులతో వాకిళ్లను అలంకరించారు. పిండి వంటలు చేసుకుని ఆరగించారు. పలువురు రైతులు పంట పొలాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. బుధవారం కనుమ పండుగను ఉత్సహంగా జరుపుకున్నారు. విందు, వినోదాలతో సంతోషంగా గడిపారు.

నవీపేట: మండలంలోని నాళేశ్వర్‌లో మంగళవారం ముగ్గుల పోటీలలో గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. మకర సంక్రాంతిని పురస్కరించుకుని గ్రామంలో ముగ్గుల పోటీలు నిర్వహించారు. పోటీలలో గెలుపొందిన వారికి బినోల సొసైటీ చైర్మన్ హన్మాండ్లు, మాజీ సర్పంచ్ సరిన్‌ల చేతుల మీదుగా బహుమతులు అందజేశారు.

వర్ని: వర్ని మండలంలో సంక్రాంతి వేడుకలు ఘనంగా జరిగాయి. భోగి, సంక్రాంతి, కనుమ వేడుకల్లో ప్రజలు సంబరంగా పాల్గొన్నారు. పతంగులను పోటాపోటీగా ఎగురవేశారు.

వేల్పూర్:మండలంలోని ఆయాగ్రామాల్లో సంక్రాంతి పండగను ఆనందంగా జరుపుకున్నారు.గతరెండు రోజులుగా మహిళలు ఇంటి వాకిళ్ళ ముందు రంగు రంగుల ముగ్గులు వేశారు.ఇంట్లో పలు రకాల పిండి వంటలను చేశారు.ఈ సందర్భంగా పడిగెలలో వీరహన్మాన్ గల్లీలో రవీందర్‌యాదవ్ వంద మంది పిల్లలకు సంక్రాంతి పండగ సందర్భంగా గాలిపటాలను పంపిణీ చేసి స్వీట్లు పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో స్థానికులు రాజరపు సుమన్, అన్వేష్, రాకేష్, భరత్, శ్రీకార్,రోషణ్, నరేష్, రాగి ప్రభాకర్, తదితరులు పాల్గొన్నారు.

పెర్కిట్: పట్టణంలో సంక్రాంతి వేడుకలు పట్టణ ప్రజలు ఘనంగా నిర్వహించారు. ఉదయం నుంచి సంక్రాంతి పర్వదినం సందర్భంగా ప్రజలు ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు.సంక్రాంతి పండగ సందర్భంగా మహిళలు నోములు ఇచ్చి పుచ్చుకున్నారు. యువకులు, చిన్నారులు గాలిపటాలు ఎగురవేస్తూ ఉత్సహంగా గడిపారు.

ఆర్మూర్‌రూరల్: మహిళలు చదువుతో పాటు అన్ని రంగాల్లో రాణించాలని ఎమ్మెల్యే పైడి రాకేష్‌రెడ్డి అన్నారు. సంక్రాంతి పండగను పురస్కరించుకొని పట్టణంలోని హుస్నాబాద్‌కాలనీలో త్రిపుర యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన ముగ్గుల పోటీల్లో ఎమ్మెల్యే పాల్గొని మహిళలు వేసిన ముగ్గులను పరిశీలించి ఉత్తమంగా నిలిచిన ముగ్గులకు ఎమ్మెల్యే రాకేష్‌రెడ్డి మహిళలకు షీల్డ్, మెమోంటోలను అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్వసమాజ్ అధ్యక్షుడు కొట్టాల సుమన్, బీజేపీ పట్టణ అధ్యక్షుడు మందుల బాలు, బీజేపీ నాయకులు ఆకుల శ్రీనివాస్, సుంకరి రంగన్న, ఆకుల రాజు, యూత్ సభ్యులు పాల్గొన్నారు.

భీమ్‌గల్: పట్టణ కేంద్రంలోని 4వార్డులో మకర సంక్రాంతి పండగను పురస్కరించుకొని వైస్‌చైర్మన్ గున్నాల బాలభగత్ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలను నిర్వహించారు. ఈ పోటీలో జిలకర వైష్ణవి, మొదటి స్థానంలో నిలవగా వైస్‌చైర్మన్ భరత్, బీఆర్‌ఎస్ నాయకులు మల్లెల ప్రసాద్ చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు పల్లెర్ల అశోక్, శ్రీనివాస్, బంటి రాకేష్, పి.శ్రీనివాస్, గోవర్ధన్, తదితరులు పాల్గొన్నారు.

ఫటా..ఫట్...

చట్టాన్ని చేతుల్లోకి తీసుకుంటే కఠిన చర్యలు

● వెంకటేశ్వర్‌రెడ్డి ఏసీపీ ఆర్మూర్



గ్రామాల్లోగ్రామాభివృద్ధి కమిటీలు గ్రామాన్ని అభివృద్ధిపథం నడిపించాలి తప్ప ఇష్ట రాజ్యంగా వ్యవహరిస్తూ చట్టాన్ని చేతుల్లోకి తీసుకుంటే కఠిన చర్యలుతీసుకుం టాం.

ఆంధ్రజ్యోతి:సైబర్ క్రైంల పట్ల ఎలాంటి చర్యలు చేపడుతున్నారు?

ఏసీపీ:విద్యార్థులకు, ప్రజలకు అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నాం. తెలియని వారు ఫోన్ చేస్తే అప్రమత్తంగా ఉండాలి. ఎవరైన నష్టపోతే 1930నెంబర్‌కు సమాచారం ఇవ్వాలి.

ఆంధ్రజ్యోతి: వరుస దొంగతనాలతో ప్రజలు భయాందోళన చెందుతున్నారు?

ఏసీపీ:ఇటీవల జరిగిన దొంగతనాలలో కొన్నింటిని ఛేదించి దొంగలను పట్టుకొని సొమ్మును రికవరీ చేశాం. గతంలో పెండింగ్‌లో ఉన్న కేసులను ఛేదిస్తాం. గుర్తుతెలియని వ్యక్తులు సంచరిస్తే పోలీసులకు సమాచారం అందించాలి.

ఆంధ్రజ్యోతి: గంజాయి, మట్కా, పేకాట నియంత్రణకు ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు?

ఏసీపీ:గంజాయి, మట్కా, పేకాటలపై ఉక్కుపాదం మోపుతాం. ప్రజలకు ఎవరికైనా తెలిస్తే 100డయల్‌కు సమాచారం ఇస్తే కఠిన చర్యలు తీసుకుంటాం.

ఆంధ్రజ్యోతి:పట్టణంలో సీసీ కెమెరాలు లేక ప్రైవేటు వ్యక్తులపై ఆధారపడాల్సి వస్తోంది?

ఏసీపీ:గతంలో పెట్టిన సీసీ కెమెరాలు కోతుల వల్ల చెడిపోయాయి. హై రెంజ్ సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడానికి ప్రయత్నిస్తున్నాం. అలాగే దాతలు ముందుకు వచ్చి తమ గ్రామాల్లో, వీధులలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలి.

ఆంధ్రజ్యోతి:గ్రామాల్లో వీడీసీల అకృత్యాలు ఎక్కువయ్యాయి?

ఏసీపీ:వాస్తవంగా కొన్నిగ్రామాల్లో వీడీసీల అకృత్యాలు ఎక్కువయ్యాయి. చట్టాన్ని చేతిల్లోకి తీసుకుంటే కఠిన చర్యలు చేపడతాం.వీడీసీల బారినపడి నష్టపోతే పోలీసులకు ఫిర్యాదు చేయాలి.

● (ఆంధ్రజ్యోతి, ఆర్మూర్)

కనువిందుగా కనుమ పండుగ


పశువులతో రైతులు, గ్రామ పెద్దలు

మోస్రా,జనవరి15(ఆంధ్రజ్యోతి): మోస్రా, చందూర్ మండలాల్లో బుధవారం కనుమ పండుగ వేడుకలను ఘనంగా నిర్వహించారు. కనుమ పండుగ సందర్భంగా చెరువు ప్రాంతంలో గ్రామ పెద్దల సమక్షంలో పశువులను కలిగి ఉన్న రైతులు కనుమ పండుగను ఘనంగా జరుపుకున్నారు. పశువులకు పలు ధాన్యం గింజలను తినిపించి, పశువులకాపరులు పండుగను పాతకాలం నాటి విధంగా వంటలు చేసి కనుమ విందు భోజనం నిర్వహించారు.కనుమరుగు అవుతున్న ఈ సంప్రదాయంను రానురాను ఇలా జరుపుకోవడం అందరికి ఆనందంగా మారిందని గ్రామస్థులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పాడి పశువులు కలిగిన రైతులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

చైనా మాంజ తగిలి ఇరువురికి గాయాలు

కమ్మర్‌పల్లి, జనవరి 15(ఆంధ్రజ్యోతి): చైనా మాంజ దారం కమ్మర్‌పల్లిలో మరోవ్యక్తి ప్రాణలమీదకు తెచ్చింది. పోలీసులు వద్దు వదంటున్నా పెడచెవిన పెడుతున్న వ్యాపారులు ధనార్జనేధ్యేయంగా అధిక ధరలకు చైనా మాంజ దారాలు విక్రయిస్తూ పోలీసులకే సవాల్‌గా మారారు. కమ్మర్‌పల్లిలో వరుసగా రెండు సంఘటనలు చోటు చేసుకున్నాయి.మంగళవారం సంక్రాంతి పర్వదినరోజు మధ్యాహ్నం గ్రామానికి చెందిన డబ్బా రఘు బాలుడి మెడకు చైనా మాంజ చుట్టుకుని తీవ్రగామయింది.కాగాబుధవారం మధ్యాహ్నం మోర్తాడ్ మండలం తిమ్మాపూర్ గ్రామానికి చెందిన గు జ్జేటి ప్రవీణ్ మరో వ్యక్తితో కలిసి బైక్‌పై మెట్‌పల్లి వెళ్లి తిరుగు ప్రయాణంలో కమ్మర్‌పల్లి ఆంధ్రబ్యాంక్ వద్ద జాతీయరహదారిపై చైనామాంజా మెడకు చుట్టుకుని తీవ్రగాయాలయ్యాయి.విషయం తెలుసుకున్న స్థానిక పోలీసులు గాలిపటాలు ఎగురవేస్తున్న పలువురి నుంచి మాంజ చర్కాలను లాక్కొని వెళ్లారు.కాగా బుధవారం స్థానిక ఎస్సీ కాలనీలో కొందరు యువకులు గాలిపటాలు ఎగురవేస్తుండగా కాల నీ యువకులు వారివద్దనుండి మాంజ,చర్కాలను లాక్కొని వారిసమక్షంలోనే దహనం చేస్తూ సాధారణ దారాతోనే గాలిపటాలు ఎగురవేసుకోవాలని సూచించారు.

నవీపేటలో

నవీపేట: మండల కేంద్రంలోని రైల్వే గేటు సమీపంలో మంగళవారం చైనా మాంజ తగిలి యువకుడికి తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు తెలిపిన ప్రకారం మంగళవారం బైక్‌పై ఇంటి నుంచి వెల్డింగ్ షాపుకు వెళ్తుండగా దుకాణం సమీపంలో తెగిన గాలిపటానికి చెందిన చైనా మాంజా మెడ, చేతి వేళ్లు, కాళ్లకు చుట్టుకుంది. దీంతో బైక్‌పై ఉన్న అద్నాన్ వెంటనే కింద పడిపోగా అతనిని మెడ, రెండు చేతి వేళ్లు తెగి తీవ్ర రక్తస్రావం కావడంతో వెంటనే అతనిని స్థానిక ప్రైవేటు ఆసుపత్రిలో చేర్పించి చికిత్స అందించారు

తొమ్మిది మంది పేకాట రాయుళ్ల అరెస్టు

ఆర్మూర్‌టౌన్,జనవరి15(ఆంధ్రజ్యోతి):మండలంలోని అంకాపూర్ గ్రామశివారులో టాస్క్‌ఫోర్స్ అధికారులు మంగళవారం తొమ్మిది మంది పేకాటరాయుళ్లను పట్టుకున్నారని ఎస్‌హెచ్‌వో సత్యనారాయణ తెలిపారు. తెలిసిన సమాచారం మేరకు పేకాట స్థావరంపై దాడి చేసి తొమ్మిది మంది పేకాటరాయుళ్లతో పాటు రూ22వేల 750నగదు, తొమ్మిది సెల్‌ఫోన్‌లు స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసినట్టు ఎస్‌హెచ్‌వో తెలిపారు.

రుద్రూర్:మండల కేంద్రంలోని చెరువు కట్ట శివారులో పేకాట స్థావరంపై పోలీసులు దాడులు నిర్వహించారు. పేకాట ఆడు తున్న తొమ్మిది మంది పేకాటరాయుళ్లను అదుపులోకి తీసుకుని వారి వద్ద నుంచి రూ.5,800 స్వాధీనపరుచుకొని వారిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై సాయన్న వెల్లడించారు.

మనస్థాపానికి గురై మహిళ ఆత్మహత్య

ఆర్మూర్‌టౌన్, జనవరి15(ఆంధ్రజ్యోతి): మండలంలోని ఇస్సాపల్లి గ్రామశివారులో చల్ల సీనమ్మ(45) అనే మహిళ బుధవారం మనస్థాపానికి గురై పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నట్టు ఎస్ హెచ్‌వో సత్యనారాయణ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం భార్యభర్తల మధ్య గొడవ జరగగా ఇస్సాపల్లి గ్రామశివారులోని ఇటుక బట్టి వద్ద పని చేస్తున్న సీనమ్మ గుర్తుతెలియని పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకుందని మృతురాలి కొడుకు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్‌హెచ్‌వో సత్యనారాయణ తెలిపారు.

వృద్ధురాలి అదృశ్యం

ముప్కాల్, జనవరి15(ఆంధ్రజ్యోతి): ముప్కాల్ మండలం నాగంపేట్ గ్రామానికి చెందిన పాకనాటి లక్ష్మీ అనే వృద్ధురాలు ఈనెల 12వ తేదీన ఉదయం ఎవరికి చెప్పకుండా బయటకువెళ్ళి ఇంటికి తిరిగి రాలేదు. దీంతో కుటుంబసభ్యులు చుట్టు పక్కల, బంధువుల ఇళ్ళలో వెతికిన ఆచూకి లభించలేదు. ఎవరికైనా తెలిస్తే సమాచారం అందించాలని ఎస్సై తెలిపారు. కొడుకు పాకనాటి రాజు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్సై పోలీసులకు ఫిర్యాదు చేశారు.

సీపీ కార్యాలయానికి భీమ్‌గల్ సీఐ అటాచ్

● పలు కేసుల్లో అవినీతి ఆరోపణలు

భీమ్‌గల్, జనవరి15(ఆంధ్రజ్యోతి): భీమ్‌గల్ సీఐ నవీన్‌ను ఉన్నతాధికారులు సీపీ కార్యాలయానికి అటాచ్ చేస్తూ బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. గత ఏడాది జూన్ 26న బాధ్యతలు చేపట్టన సీఐ ఒక సివిల్ పంచాయతీలో తనపై దాడి చేసేందుకు నిందితులకు అండగా నిలిచి ఒక మధ్యవర్తి ద్వారా డబ్బులు తీసుకొని తనకు న్యాయం చేయలేదని బాధితుడు ఉన్నతాధికారులకు ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా ఆర్మూర్ ఏసీపీతో విచారణ చేపట్టిన అధికారులు సీఐను సీపీ కార్యాలయానికి అటాచ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఉన్నతాధికారులు పూర్తి విచారణ అనంతరం తదుపరి చర్యలు చేపట్టనున్నట్టు సమాచారం.

● ఆరు నెలల్లో ఇద్దరు సీఐలపై వేటు..

శాంతి భద్రతల పరిక్షణకు ప్రజలతో ఫ్రెండ్లీ పోలీసింగ్‌తో ముందుకు వెళ్లాలని ప్రభుత్వం, ఉన్నతాధికారులు ఆదేశాలు జారీ చేస్తుంటే ఇక్కడ మాత్రం అవేమి పట్టనట్టు సీఐ, ఎస్సైలు పలు సివిల్ కేసుల్లో తలదూర్చుతూ వివాదాస్పదమవుతున్నారు. గడిచిన ఆరు నెలల కాలంలో ఇద్దరు సీఐలు అవినీతి ఆరోపణాలతో వారిపై వేటు పడింది. గత ఏడాది జనవరి 25న సీఐగా బాధ్యతలు చేపట్టిన నాగాపూరి శ్రీనివాస్ ఇసుక విషయంలో అవినీతి ఆరోపణలు ఎదుర్కొని ఇదే సంవత్సరం జూన్ 26న బదిలీపై వెళ్లారు. మెట్‌పల్లి సీఐగా పనిచేస్తున్న నవీన్ భీమ్‌గల్‌కు బదిలీపై వచ్చి జూన్ 26 బాధ్యతలు చేపట్టి ఏడు నెలల కాలంలోనే అవినీతి ఆరోపణలతో వేటు పడడంతో చర్చనీయాంశ మైంది. డిసెంబరు 2న తాను ఉంటున్న ప్రదేశాన్ని ట్రెస్ చేసి తనపై దాడికి కారణం అయ్యాడని ఇదే విషయమై న్యాయం కోసం వెళ్తితే మధ్యవర్తి ద్వారా డబ్బులు తీసుకున్నాడని, మరో కేసులో ఒక దళిత మహిళపై దాడి కేసును నీరుగార్చాడని సమాచారం.ఇందుకు పైరవీకారులు కూడా సహయ సహకా రాలు అందిస్తున్నారు. దీనిని బట్టి భీమ్‌గల్ పోలీస్‌స్టేషన్‌లో పైరవీలు జోరుగు సాగుతున్నాయని పలువురు బాహటంగానే చర్చించుకుంటు న్నారు. ఇదీలా ఉండగా భీమ్‌గల్ పోలీస్‌స్టేషన్ లో పని చేస్తున్న మరో అధికారి పై కూడా ఉన్నతాధికారులు విచారణ కొనసాగుతున్నట్టు సమాచారం.


భీమ్‌గల్ సీఐ నవీన్

బుస్సాపూర్‌లో ఒకరి దారుణహత్య

● పండుగ పూట విషాదచాయలు

మెండోర, జనవరి15(ఆంధ్రజ్యోతి):మండలంలో బుస్సాపూర్ గ్రామంలో దిలీప్ శర్మ(36) హత్యకు గురైనట్టు ఎస్సై నారాయణ తెలిపారు. ఎస్సై తెలిపిన వివ రాల ప్రకారం మృతుడు మహారాష్ట్ర బడపూర్ గ్రామానికి చెందిన వ్యక్తిని పవన్ క్లీనిక్‌లో గతపదేళ్లుగా కంపౌండర్ పనిచేస్తూ కుటుంబ సభ్యులతో క్లీనిక్ వెనకాలే నివాసం ఉంటున్నాడని మృతుడి భార్య ఇద్దరి పిల్లలతో వారి స్వగ్రామం మహారాష్ట్ర బడాపూర్ సంక్రాంతి పండగకు వెళ్లడం జరిగింది. మంగళవారం ఉద యం పవన్ క్లీనిక్ డాక్టర్ ప్రకాష్ ఆసుపత్రికి చేరుకోగానే గేటుకు తాళంవేసి ఉండడంతో వెనుకాలే దిలీప్ శర్మ ఇంటికి తాళం వేసి ఉండడంతో చెప్పులు, బండరాళ్లు బయట కనబడడం అనుమానం వచ్చి ఆసుపత్రి సిబ్బందితో తాళం పగులగొట్ట చూడగా రక్తం మడుగులో దిలిప్‌శర్మ ఉండడంతో పోలీసులకు సమాచారం అందిం చారు. ఇంట్లో ఎవరూ లేని విషయం తెలుసుకున్న గుర్తుతెలియని వ్యక్తులు దిలిప్‌శర్మను హత్య చేశారని తెలిపారు. హత్య జరిగిన ప్రాంతాన్ని డాగస్క్వాడ్ సిబ్బంది పరిశీలించారు. సంఘటన స్థలాన్ని ఏసీపీ వెంకటేశ్వర్‌రెడ్డి, ఆర్మూర్ రూరల్, టౌన్ సీఐలు శ్రీధర్‌రెడ్డి, సత్యనారాయణలు పరిశీలించారు. పోలీసులు బృందాలతో హంతకులను పట్టుకునేందుకు దర్యాప్తు ముమ్మరం చేశారు. మృతుడి భార్య సాగరిక ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్సై తెలిపారు.


దిలీప్‌శర్మ (ఫైల్)

బైక్ దొంగతనం చేసిన నిందితుడి అరెస్టు

జక్రాన్‌పల్లి, జనవరి15(ఆంధ్రజ్యోతి): బైక్‌ను దొంగతనం చేసిన కేసులో దోమకొండకు చెందిన పల్లపు రమేష్‌ను అరెస్టు చేసి బుధవారం రిమాండ్‌కు పంపినట్టు ఎస్సై సీహెచ్.తిరుపత తెలిపారు. కామారెడ్డి జిల్లా దోమకొండకు చెందిన పల్లపు రమేష్‌ను బుధవారం అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్టు ఎస్సై తెలిపారు. ఎస్సై సీహెచ్.తిరపతి తెలిపిన వివరాల ఇలా ఉన్నాయి. మండలంలోని బ్రాహ్మణ్‌పల్లి గ్రామపరిధిలో గాంధీనగర్‌కు చెందిన రాయికంటి గంగాధర్ తన ఈనెల 11న తన ఇంటి వద్ద ప్యాషన్ ప్రో బైక్‌ను ఇంటి వద్ద ఉంచగా అదే రోజు రాత్రి బైక్ పోవడంతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తుండగా బుధవారం బైక్ దొంగతనం చేసిన నిందితుడు పల్లపు రమేష్ కామారెడ్డిలో వాహనాలు తనిఖీ చేస్తుండగా పట్టుకొని విచారించగా తాను బైక్‌ను దొంగతనం చేసినట్టు ఒప్పుకున్నాడని, చోరీ చేసిన బైక్‌ను రికవరీ చేసి నిందితుడు పల్లపు రమేష్‌ను కోర్టులో హాజరుపర్చి రిమాండ్‌కు తరలించినట్టు ఎస్సై తెలిపారు.

హంగర్గలో ఘనంగా గంగమ్మ పండుగ

కోటగిరి,జనవరి15(ఆంధ్రజ్యోతి): పోతంగల్ మండలం హంగర్గ గ్రామంలోని మంజీర నదిలో బుధవారం గంగమ్మ తల్లి పండుగలను ఘనంగా నిర్వహించారు. ఈ ఉత్సవాలకు శ్రీ చైతన్య మహరాజ్ ముఖ్య అతిథిగా హాజరైన భక్తులకు ప్రవనచనలు వినిపించారు. ప్రతిఏటా కనుమ పండుగ రోజు గంగమ్మ పండుగను నిర్వహించడం ఆనవాయితీగా కొనసాగుతుంది. అనంతరం పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.

ఆటో డ్రైవర్లు ట్రాఫిక్ నిబంధనలను పాటించాలి

బోధన్‌రూరల్,జనవరి15(ఆంధ్రజ్యోతి):ఆటోడ్రైవర్లు ట్రాఫిక్ నియమ,నిబంధనలను పాటించాలని ట్రాఫిక్ సీఐ చందర్ రాథోడ్ అన్నారు.బుధవారం కొత్త బస్టాండ్,పాతబస్టాండ్‌లో ఆటోడ్రైవర్లకు ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పించారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆటో డ్రైవర్లు పరిమితికి మించి వాహనదారులను ఎక్కించుకోవద్దని సూచించారు.కొత్త చట్టాలు అమలులో ఉన్నాయని, ప్రతీఒక్కరు నియమ, నిబంధనలను పాటించాలన్నారు.

ఘనంగా ఆలయ వార్షికోత్సవ వేడుకలు

బోధన్‌రూరల్,జనవరి15(ఆంధ్రజ్యోతి): బోధన్ పట్టణంలోని శ్రీ షిరిడి సాయిబాబా మందిరంలో బుధవారం ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ అధ్యక్షులు అశోక్‌రావు కులకర్ణితో పాటు ఆలయ కమిటీ నిర్వాహకులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులు, మహిళలు, పాల్గొన్నారు.

అసత్య ఆరోపణలు సరికాదు

● ఎమ్మెల్సీ కవిత వ్యాఖ్యలు అర్థరహితం : నియోజకవర్గ నాయకుల విమర్శ

వర్ని,జనవరి15(ఆంధ్రజ్యోతి): ఎమ్మెల్సీ కవిత బాన్సువాడ పర్యటనలో కాంగ్రెస్ పార్టీపై అసత్య ఆరోపణలు చేయడం సిగ్గు చేటని ఎంపీటీసీ ఫోరం రాష్ట్ర మాజీ అధ్యక్షుడు వై.శ్రీనివాస్ రావు విమర్శించారు. బుధవారం వర్ని మండల కేంద్రంలో నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులతో కలిసి విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఏడాది పాలనో సీఎం రేవంత్ రెడ్డి ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాని స్పష్టం చేశారు. మద్యం పాలసీ, అమ్మకాలు, అక్రమంగా సంపదనప జైలుకు వెళ్లి వచ్చిన చరిత్ర కవితని ఆరోపించారు. ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్‌రెడ్డిని దగ్గర చేసుకునేందుకు ఆయనపై విమర్శలు చేయకపోవడం వెనుక ఎమ్మెల్సీ కవిత అంతర్యమేమిటని ప్రశ్నించారు. ఎమ్మెల్సీగా గౌరవాన్ని కాపాడుకోవాలి తప్ప అధికారం పోయిందని రేవంత్ ప్రభుత్వాన్ని అభాసుపాలు చేస్తే ఖబద్దార్ అని హెచ్చరించారు. ఈ సమావేశంలో నియోజకవర్గంలోని వివిధ మండలల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సంస్కృతి సాంప్రదాయాలను కాపాడాలి

● ఆర్మూర్ ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ న్యాయాధికారి వేముల దీప్తి


ఇస్సాపల్లిలో విజేతలకు బహుమతులను అందజేస్తున్న వేముల దీప్తి

ఆర్మూర్‌రూరల్, జనవరి15(ఆంధ్రజ్యోతి): తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయలను కాపాడానికి ప్రతీఒక్కరు కృషి చేయాలని ఆర్మూర్ ప్రిన్సిపాల్ జూనియర్ న్యాయాధికారి వేముల దీప్తి అన్నారు. బుధవారం ఆర్మూర్ మండలం ఇస్సాపల్లి గ్రామంలో సంక్రాంతి పండగను పురస్కరించుకొని ఈఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా జూనియర్ సివిల్ న్యాయాధికారి వేముల దీప్తి, విశిష్ట అతిథిగా అడిషనల్ జూనియర్ సివిల్ న్యాయాధికారి సరళరాణి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ సాంస్కృతి, సాంప్రదాయాలను పెంపొందించడానికి గ్రామస్థాయిలో ముగ్గుల పోటీలు నిర్వహించడం అభినందనీయన్నారు. ఈఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు సీఏ రాజశేఖర్‌ను వారు అభినందించారు. ఈ పోటీల్లో విజేతలకు నగదు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఈఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు రాజశేఖర్, సభ్యులు అర్గుల్ సురేష్, సడాక్ ప్రమోద్, రాజ్‌కుమార్, అమితాబ్ కిరాడ్, లక్ష్మణ్, గంగామోహన్, దుర్గ శీను, సునంద, చిన్నయ్య, ధనుంజయ్, దశరథ్, ఆలయ కమిటీ చైర్మన్ రాజారెడ్డి, వీడీసీ అధ్యక్షుడు కొర్వ పున్నం, బండి శ్రీహరి, తదితరులు పాల్గొన్నారు.

నేటి నుంచి గ్రామాల్లో సర్వే

నవీపేట,జనవరి15(ఆంధ్రజ్యోతి): అర్హులైన రైతులకు రైతు భరోసా పథకం అందించాలనే లక్ష్యంతో గురువారం నుండి ఈ నెల 20వరకు గ్రామాలలో సర్వే చేపట్టడం జరుగుతుందని ఏవో నవీన్ కుమార్ తెలిపారు. రెవెన్యూ, వ్యవసాయ శాఖల ఆధ్వర్యంలో నిర్ధేశించిన షెడ్యూల్ ప్రకారం గ్రామాలలో అధికారులు సర్వే చేపట్టడం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు.

బోధన్‌రూరల్: బోధన్ డివిజన్‌లోని అన్ని మండలాల్లో గ్రామాలలో అర్హులైన రైతులకు రైతు భరోసా పథకం అందించాలనే లక్ష్యంతో గురువారం నుండి ఈ నెల 20వ తేది వరకు గ్రామాలలో సర్వే చేపట్టడం జరుగుతుందని తహసీల్దార్ విఠల్ తెలిపారు.

మోర్తాడ్: మండలంలోని వివిధ గ్రామాలలో గురువారం నుంచి సాగుకు యోగ్యం కాని భూముల సర్వే చేయడం జరుగుతుందని మండల వ్యవసాయాధికారి హరిష్‌కుమార్ తెలిపారు. ఈనెల 16న దొన్కల్, వడ్యాట్, పాలెం గ్రామాలలో భూముల సర్వే జరుగుతుందని, ధర్మోరా, దొన్‌పాల్, మోర్తాడ్, శెట్‌పల్లి, సుంకెట్, తిమ్మాపూర్ గ్రామాలలో భూముల సర్వే జరుగుతుందని రైతులు సర్వేలో పాల్గొన్న అధికారులకు సహకరించాలని ఏవో కోరారు.

ముప్కాల్: మండల కేంద్రంలోని రైతు వేదికలో మండల స్పెషల్ ఆఫీసర్ స్రవంతి ఆధ్వర్యంలో బుధవారం గ్రామపంచాయతీ కార్యదర్శులతో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సర్వేలో తహసీల్దార్ కృష్ణ, మండల వ్యవసాయాధికారి సాయికృష్ణనయాబ్‌తహసీల్దార్,ఎంపీవో ఉన్నారు.

చికిత్స పొందుతూ బాలుడి మృతి

నవీపేట,జనవరి15(ఆంధ్రజ్యోతి): మండలంలోని నాడాపూర్‌కు చెందిన జ్ఞానేశ్వర్ అనే 16సంవత్సరాల బాలుడు చికిత్స పొందుతూ బుధవారం రాత్రి మృతి చెందాడని ఎస్ఐ వినయ్ తెలిపారు. ఈ నెల 10న రాత్రి మండలంలోని జన్నేపల్లిలో రోడ్డుపై నడుచుకుంటూ వెళ్తున్న షేక్.కామబీ అనే 66 సంవత్సరాల వృద్ధురాలిని బైక్ ఢీకొనడంతో ఆమె చికిత్స పొందుతూ శనివారం మృతి చెందిన విషయం విదితమే. ఈ ప్రమాదంలో బైక్ నడిపిన జ్ఞానేశ్వర్ సైతం తీవ్రంగా గాయపడగా చికిత్స పొందుతూ బుధవారం రాత్రి మృతి చెందాడని ఎస్ఐ తెలిపారు.

పసుపుబోర్డు ఏర్పాటు హర్షనీయం

● మాజీ ఎమ్మెల్యే అన్నపూర్ణమ్మ


మోర్తాడ్‌లో మోదీ, పీయుష్ గోయాల్, అర్వింద్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న బీజేపీ నాయకులు


ఏర్గట్లలో క్షీరాభిషేకం చేస్తున్న బీజేపీ నాయకులు

ఆర్మూర్‌రూరల్, జనవరి15(ఆంధ్రజ్యోతి):జిల్లాలో పసుపు బోర్డు ఏర్పాటు చేయడం హర్షనీయమని మాజీఎమ్మెల్యే ఏలేటి అన్నపూర్ణమ్మ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.రైతుల చిరకాల వాంఛ నెరవేర్చడానికి ఎంపీ ధర్మపురి అర్వింద్ ఎంతో కృషి చేశారని కొనియాడారు. రైతాంగం జిల్లాకు పసుపుబోర్డు రాదనుకున్న తరుణంలో ఎంపీ పట్టుదలతో ప్రయత్నించి రైతుల దశబ్దాల కోరికను నెరవేర్చారన్నారు. గత ఎన్నికల్లో జిల్లా రైతాంగానికి ఇచ్చిన హామీ మేరకు ఎంపీ ధర్మపురి అర్వింద్ గత కొన్నేళ్లుగా తీవ్రంగా శ్రమించి పసుపు బోర్డు సాధించారన్నారు. పసుపుబోర్డును తమ రాష్ట్రాలకు తీసుకువెళ్లడానికి పలు రాష్ట్రాలు ఎంతో ప్రయత్నిం చేసినప్పటికీ జిల్లాకు పసుపుబోర్డు రావడానికి పట్టుదలతో ఎంపీ శ్రమించారన్నారు. జిల్లాకు పసుపుబోర్డు రావడానికి కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి కృషి కూడా ఎంతో ఉందని అన్నపూర్ణమ్మ అన్నారు. ఎంపీ అర్వింద్ పట్ల జిల్లా ప్రజలకు నమ్మకం కుదిరిందని, సమర్థవంత నాయకుడని తెలిసిందన్నారు. పసుపుబోర్డు సాధన ఎన్నికల స్టాంట్ అని, ప్రచారం చేసిన ప్రతిపక్షాలు ఇప్పుడు ఏమంటారని ఆమె ప్రశ్నించారు. పనిచేసే ప్రభుత్వాన్ని బీజేపీ నాయకుల మాటలను రైతులు నమ్ముతున్నారన్నారు.రాజకీయాలకు అతీతంగా ప్రతిపక్ష పార్టీల నాయకులు ఎంపీ అర్వింద్‌ను అభినందించారని, లేనిపక్షంలో రైతులవిశ్వాసాన్ని కోల్పోతారని మాజీఎమ్మెల్యే అన్నపూర్ణమ్మ అన్నారు.

మోర్తాడ్: మండల కేంద్రంలో మండల బీజేపీ శాఖ ఆధ్వర్యంలో బుధవారం కేంద్ర ప్రభుత్వం పసుపుబోర్డు ప్రకటించిన సందర్భంగా ప్రధాని మోదీ, కేంద్ర మంత్రి పీయుష్‌గోయాల్,ఎంపీ ధర్మపురి అర్వింద్ చిత్రప టాలకు బీజేపీ నాయకులు పాలాభిషేకం చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా మండల బీజేపీ అధ్యక్షుడు పుప్పాల నరేష్ మాట్లాడుతూ భారతీ య జనతా పార్టీ చెప్పింది చేస్తాదని, చేసేదే చెబుతాదని దానికి నిదర్శనం పసుపుబోర్డు అని అన్నారు.నాలుగు దశాబ్దాల రైతుల చిరకాలవాంచ నెరవేరిందన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు పుప్పాల నరేష్, బీజేపీ నాయకు లు జైడి గంగారెడ్డి, కుంట శ్రీనివాస్‌రెడ్డి, తీగెల రమేష్‌రెడ్డి, గంగారాం, సంగెం అనిల్, ప్రకాష్, ఏలేటి గంగారెడ్డి, మండల బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

ఏర్గట్ల: పసుపు బోర్డు ఏర్పాటుపై మండలంలోని బీజేపీ నాయకులు హర్షం వ్యక్తం చేస్తూ బుధవారం మండల కేంద్రంలోని బస్టాండ్ వద్ద ప్రధానమంత్రి మోదీ, ఎంపీ ధర్మపురి అర్వింద్ చిత్రపటాలకు క్షీరాభిషేకం చేశారు. మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా రైతులు పసుపు బోర్డు ఏర్పాటు కో సం ఉద్యమాలు చేశారని, ఎంపీ ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు పసుపు బోర్డు రావడమే కాకా జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేయడం దానికి పల్లె గంగారెడ్డిని చైర్మన్‌గా నియమించడం పట్ల ఎంపికి కృతజ్ఞతలు తెలుపుతు న్నామన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు ఏలేటి నారాయణరెడ్డి, సోమ రాజారెడ్డి, సురేష్, ప్రశాంత్, ఆనందం గంగేశ్వర్, విఠల్‌లు పాల్గొన్నారు.

● పసుపు బోర్డు ఏర్పాటుపై బీజేపీ నాయకుల హర్షం

జక్రాన్‌పల్లి: జిల్లాలో పసుపుబోర్డు ఏర్పాటు చేసి సందర్భ ంగా, అలాగే జాతీయ పసుపుబోర్డుచైర్మన్‌గా పల్లెగంగారెడ్డిని నియమించి నందున బుధవారం జక్రాన్‌పల్లిలో ప్రధాని నరేంద్రమోదీ, ఎంపీ ధర్మపురి అర్వింద్ చిత్రపటాలకు బీజేపీనాయకులు క్షీరాభిషేకం చేశారు. ఎంపీ అర్వింద్ చిత్రపటాలతో పా టు జాతీయ పసుపుబోర్డు చైర్మన్ పల్లె గంగారెడ్డి, బీజేపీ జిల్లా అధ్యక్షుడు దినేష్‌కులచారి చిత్రపటాలకు బీజేపీ నాయకులు క్షీరా భిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో కిసాన్‌మోర్చ జిల్లా పి.తిరుపతిరెడ్డి, మం డల బీజేపీ అధ్యక్షుడు కన్నెపల్లి ప్రసాద్; మండల బీజేపీ నాయకులు శ్రీని వాస్‌రెడ్డి, క్యాతం రాజారెడ్డి, నవీన్,విక్రం,చందు, కార్తిక్, మోహన్‌నాయక్, శ్రీకాంత్, పాల్గొన్నారు.



నవీపేటలో అయ్యప్ప స్వామి ఆభరణాల పెట్టెను ఎత్తుకున్న నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్

భక్తిశ్రద్ధలతో అయ్యప్ప ఆభరణాల ఊరేగింపు

● పాల్గొన్న అర్బన్ ఎమ్మెల్యే

నవీపేట, జనవరి 15 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని మార్కండేయ ఆలయం నుంచి స్థానిక అయ్యప్ప స్వామి ఆలయం వరకు మంగళవారం శ్రీ అయ్యప్ప స్వామి ఆభరణాల ఊరేగింపు కార్యక్రమాన్ని నిర్వహించారు. మకర సంక్రాంతిని పురస్కరించుకుని అయ్యప్ప స్వామికి చెందిన ఆభరణాల పెట్టెను నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ భక్తితో తలపై పెట్టుకుని ఊరేగింపులో పాల్గొన్నారు. అనంతరం స్థానిక అయ్యప్ప స్వామి ఆలయాన్ని సందర్శించి పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు.

నిధులున్నా ముందుకు సాగని పనులు

● ధ్వంసమైన ఉప్లూర్ - డబ్బా గ్రామాల రహదారి ● రాకపోకలకు తీవ్ర ఇబ్బంది

కమ్మర్‌పల్లి, జనవరి 15 (ఆంధ్రజ్యోతి): నిజామాబాద్, జగిత్యాల జిల్లాలకు వారధిగా ఉపయోగపడే ఉప్లూర్ నుంచి డబ్బా, వర్షకొండా గ్రామాలకు వెళ్లే ప్రధాన రహదారి పూర్తిస్థాయిలో ధంసమై రెండు గ్రామాల ప్రజలతో పాటు ఈ ప్రాంతంలోని వ్యవసాయ క్షేత్రాలకు వెళ్లే రైతులకు, చివరకు శ్మశానవాటికలోకి వెళ్లేందుకు సైతం తీవ్ర ఇబందులు ఎదుర్కుంటున్నారు. గతంలో బీటీ రోడ్డు పూర్తిగా ధ్వంసమవ్వడంతో అప్పటి రోడ్లు భవనాల శాఖ మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి ఉప్లూర్ గ్రామం నుంచి డబ్బా వరకు (నిజామాబాద్ జిల్లా సరిహద్దు వరకు) బీటీ రోడ్డు రేనివల్ నిమిత్తం పం చాయతిరాజ్ శాఖ నుంచి ఎంఎన్ఆర్ 2022 జీవో ప్రకారం కోటి 45 లక్షల వ్యయంతో పనులు చేపట్టే నిమిత్తం నిధులు మంజూరు చేయించి 2 అక్టోబర్ 2023లో శంకుస్థాపన చేశారు. దీంతో తమ తిప్పలు తీరిపోయినట్లేనని సంబురపడిపోయిన ఇరు గ్రామాల ప్రజలు, రైతులు అనందం వ్యక్తం చేశారు, కాని ఎన్నికలు రావడం బీఆర్ఎస్ ప్రభుత్వం పోయి కాంగ్రెస్ ప్రభుత్వం కొలువుదీరడంతో ఈ పనులకు గ్రహణం పట్టుకుంది. ఇప్పటికి పనులు ప్రారంభం కాకపోవడంతో ఈ నిధులు ఉన్నాయా వెనక్కి మల్లాయా అన్న విషయం తెలియక ప్రజలు తికమకపడిపోతున్నారు. గతంలో వేసిన బీటీ రోడ్డు పెచ్చులూడిపోయి కంకర తెలింది. కనీసం ఈ రోడ్డుపై నడవడం కష్టంగా మారిందని ఈ ప్రాంత రైతులు, ఇరు గ్రామాల ప్రజల వాపోతున్నారు. ఉప్లూర్ గ్రామ సరిహద్దు సమీపంలోని గొజొర్రె వద్ద రహదారి మరీ దారుణంగా మారింది. ఈ ప్రాంతంలోని కొత్త కుంట నీరు వెళ్లడానికి ఒక బ్రిడ్జి నిర్మించారు కాని ఈ బ్రిడ్జి అసం పూర్తి పనులతో ఈ ప్రాంత రైతులను, రహదారి గుండా డబ్బా గ్రామానికి వెళ్లే ప్రయాణికులను భయభ్రాంతులకు, భయాందోళనలకు గురి చేస్తుంది. బ్రిడ్జి దాటి వెళ్లేందుకు ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని ప్రయాణం సాగించాల్సిన, పరిస్థితి నెలకొంది. అర్థంతరంగా పనులు నిలిచి పోవడంతో ఈ దరిగుండ ప్రయాణాలు ప్రాణసంకటంగా మారాయి. డబ్బా గ్రామం ఉప్లూర్ గ్రామానికి కేవల రెండు మూడు కిలోమీటర్ల దూరం మాత్రమే ఉండడంతో ఈ గ్రామస్తులు తమ ద్విచక్రవాహనాలపై ఈ రహదారి గుండానే ప్రయాణాలు సాగిస్తూ ఉంటారు. ఇరుగ్రామాల ప్రజలకు, ఈ ప్రాంత రైతులకు వారధిగా నిలుస్తువస్తున్న ఉప్లూర్ డబ్బా గ్రామాలను కలుపుతు ఎంతో ఉపయోగకరంగా ఉన్న ఈ రహదారి మరమ్మతు పనులు చేపట్టాలని కోరుతున్నారు. ప్రభుత్వం మారడంతో పాత, ప్రారంభం కాని పనుల నిధులు మల్లిపోయాయన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. అదే నిజమైతే ప్రస్తుతం అధికారంలో ఉన్న ప్రజాప్రతినిదులు నాయకులు ప్రభుత్వ అధికారులు తిరిగి నిధులు మంజూరు చేయించి అసంపూర్తిగా ఉన్న రోడ్డు, బ్రిడ్జి పనులు పూర్తి చేయించి ప్రమాదాలను నివారించాలని కోరుతున్నారు.



కంకర తేలి మట్టి రోడ్డును తలపిస్తున్న ఉప్లూర్ - డబ్బా రోడ్డు

జర దేఖో!!



అసంపూర్తి పనులతో వెక్కిరిస్తున్న ఉప్లూర్ డబ్బా గ్రామాల మధ్య బ్రిడ్జీ



బ్రిడ్జీ వద్ద రహదారిపై ప్రమాద ఘంటికలు

సమాజ మార్పు కోసం యువత కృషి చేయాలి

● ఇల్లెందు మాజీ ఎమ్మెల్యే సీపీఐ ఎంఎల్ మాస్‌లైన్ రాష్ట్ర నాయకుడు గుమ్మడి నర్సయ్య



కబడ్డీలో తలపడుతున్న మూషీర్‌నగర్ - పందిమడుగు జట్లు



మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నర్సయ్య

సిరికొండ, జనవరి 15 (ఆంధ్రజ్యోతి) క్రీడల్లో పాల్గొంటూనే సమాజ మార్పు కోసం నేటి యువతరం కృషి చేయాలని ఇల్లెందు మాజీ ఎమ్మెల్యే సీపీఐ ఎంఎల్ మాస్ లైన్ రాష్ట్ర నాయకుడు గుమ్మడి నర్సయ్య కోరారు. సిరికొండ మండలం గడ్కోల్ గ్రామంలో అమర వీరుల స్మారకార్థం జిల్లా వాలీబాల్, కబడ్డీ క్రీడల పోటీలను గుమ్మడి నర్సయ్య బుధవారం ప్రారంభించారు క్రీడాకారులను ఉద్దేశించి గుమ్మడి నర్సయ్య మాట్లాడుతూ యువతను నిర్వీర్యం చేయడానికి ప్రభుత్వాలు కుట్ర పన్నుతున్నాయన్నారు. సమాజాభివృద్ధికి, దేశాభివృద్ధికి కృషి చేయాల్సిన యువతకు మాధక దవ్యాలను, మద్యాన్ని, గంజాయిని అలవాటు చేస్తున్నారయని ఆరోపించారు. యువకులు తమకోసం, తమ కుటుంబం కోసం మాత్రమే అలోచించకుండా సమాజ మార్పు కోసం బాధ్యతతో పనిచేయాలని ఆయన కోరారు. గడ్కోల్‌లో అమరుల కోసం క్రీడల్ని నిర్వహించడమంటే వారి ఆశయాల సాధన కోసం పోరాడడమేనన్నారు. మత్తు పదార్థాలకు, మద్యాన్ని వదిలి ప్రగతిశీల ఉద్యమాల వైపు వెళ్లాలని మాజీ ఎమ్మెల్యే నేటి యువకులను కోరారు. అంతిమంగా దోపిడికి వ్యతిరేకంగా పోరాడితేను మన బతుకులు మారుతాయని మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నర్సయ్య యువతకు సూచించారు. అంతకు ముందు గ్రామంలో గల భగత్‌సింగ్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. వేదిక మీద అమర వీరుల చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ ఎంఎల్ మాస్ లైన్ రాష్ట్ర నాయకులు వి.ప్రభాకర్, రామకృష్ణ, దేవరాం, డివిజన్ కార్యదర్శి రమేష్, నాయకులు దామోదర్, బాబన్న, పీవోడబ్ల్యూ జిల్లా అధ్యక్షురాలు గోదావరి, లింబన్న, రాంజీ, కిషోర్, సాయరెడ్డి, రమేష్, నారాగౌడ్, రమా, పుష్పలతా, ఎస్. కిషోర్, అనీష్, ఆశీష్, టీచర్స్ యూనియన్ నాయకులు మోజీరాం, నరేందర్, శ్రీనివాస్, బాలయ్య, సోలమన్, వాలీబాల్‌అసోసియేషన్ జిల్లా కార్యదర్శి మల్లేష్ గౌడ్, పీడీలు, పీఈటీలు తదితరులు పాల్గొన్నారు.

సమస్యలు ఏవైనా ఒక్క ఫోన్ కాల్‌తో పరిష్కారం

మద్నూర్, జనవరి 15 (ఆంధ్రజ్యోతి) : సమస్యలు ఏవైనా ఒక ఫోన్ కాల్‌తో పరిష్కారం లభిస్తుంది. దీంతో ప్రజలు ఊపిరి పీల్చుకుంటున్నారు. వైద్యం, అగ్ని ప్రమాదం, వేధింపులు, రవాణా సౌకర్యం, భద్రత తదితర సమస్యల నుంచి తక్షణ ఉపశమనం కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పలు రకాల టోల్ ఫ్రీ నెంబర్లను అందుబాటులో ఉంచాయి.

● అంబులెన్స్ సేవలకు 108

అత్యవసర వైద్యం బాధితులకు ఆసుపత్రులకు తరలించేందుకు 108 అంబులెన్స్‌లోని వైద్య సిబ్బంది బాధితులకు ప్రాథమిక చికిత్సలు అందజేస్తారు. దీంతో రోడ్డు తదితర బాధితులకు వెంటనే ప్రాథమిక చికిత్స అందడంతో పాటు మెరుగైన వైద్య సేవల కోసం ఇతర ఆసుపత్రులకు సకాలంలో చేరవేసే అవకాశం ఉండంతో ప్రాణాలు మిగిలే ఆశాలు ఉంటాయి.

● అగ్ని ప్రమాదం జరిగితే 101

అగ్ని ప్రమాదం జరిగిన వెంటనే స్థానికులు మంటలను ఆర్పేందుకు ప్రయత్నాలు చేస్తుంటారు. అదే సమయంలో అగ్ని మాపక శాఖకు సమాచారం ఇచ్చేందుకు ఫైర్ స్టేషన్ నెంబర్ తెలుసుకునేందుకు ఇబ్బందులు పడుతుంటారు.



ప్రజలకు అందుబాటులో 108 అంబులెన్స్

అగ్ని ప్రమాదాల సమాచారాన్ని చేర వేసేందుకు ఆ శాఖ 101 టోల్ ఫ్రీ నెంబర్‌ను అందు బాటులోకి తెచ్చింది. టోల్ ఫ్రీ నెంబర్‌కుకాల్ చేసిన వెంటనే సమీపంలోని అగ్ని మాపక శాఖకు సమాచారం వెళుతుంది. ఆ వెంటనే ప్ర మాదం జరిగిన స్థలానికి చేరుకొని మంటలను అదుపులోకి తెచ్చేందుకు ప్రయత్నిస్తుంది.

● పోలీసు సాయం కోసం 101

శాంతి భద్రతల సమస్యలతో పాటు దొంగలు వచ్చిన, రోడ్డుపై ప్రమాదం జరిగినా, ఏదైనా విపత్కర పరిస్థితులు ఎదురైన వెంటనే 100కు డయల్ చేస్తే సమీప పోలీస్‌స్టేషన్ నుంచి పోలీసులు సకాలంలో చేరుకొని ఆదుకుంటారు. ఓ సర్వే ప్రకారం 100 నెంబర్‌కు అత్యధిక కాల్స్ వచ్చినట్లు తేలింది.

● తపాల సేవలకు

18001180 5232

తపాల శాఖకు సంబంధించిన సేవలు సమస్యల పరిష్కారానికి టోల్ ఫ్రీ నెంబర్ ద్వారా పరిష్కారం లభిస్తుంది. నూతన ఖాతాలు పొదుపు నిలువలు బీమా నూతన పథకాలు తదితర సేవలన్నీ తెలుసుకోవచని తపాల శాఖ అధికారులు అంటున్నారు.

● గర్భిణీల కోసం 102

రవాణా సదుపాయం తక్కువగా ఉండే గ్రామీణ ప్రాంతాలలో గర్భిణీలకు అత్యవసర సమయంలో ఆసుపత్రులకు తరలించడానికి 102 ఉపయోగపడుతుంది. అంబులెన్స్‌లో ఆసుపత్రికి తీసుకెళ్లి కాన్పు అయిన తరువాత తిరిగి ఇంటి వద్ద దించే సౌకర్యం ఈ అంబులెన్స్ ద్వారా పొందవచ్చు. అదే విధంగా ఓటరు నమోదు కోసం 1959, ఉపాధి హామీ కోసం 18002 0014455, కిసాన్ కాల్ సెంటర్ కోసం 1800 1801551 పలు విధాలైన సమస్యల పరిష్కారానికి ఒక ఫోన్ కాల్‌తో పరిష్కారం లభిస్తున్నట్లు బాధితులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

ప్రభుత్వ ఆస్పత్రిలో అమానవీయ ఘటనలు

●చికిత్స పొందుతున్న అభాగ్యులు ● పట్టించుకోని ఆస్పత్రి సిబ్బంది





ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న వృద్ధులు

ఖిల్లా, జనవరి 15 (ఆంధ్రజ్యోతి): జిల్లా కేంద్ర ప్రభుత్వ ఆస్పత్రిలో అమానవీయ ఘటనలు వెలుగు చూస్తున్నాయి. చికిత్స కోసం వచ్చిన అనాథ వృద్ధులు చికిత్సకు నోచుకోకుండా పడిగాపులు కాస్తున్నారు. అపరిశుభ్రమైన కూలడానికి సిద్ధంగా ఉన్న ఇంటిలో దీనావస్థలో ఆపన్నహస్తం కోసం ఎదురుచూస్తున్నారు. పేరుకే పెద్దాస్పత్రి కాని అందులో ఉన్న వసతులను చూస్తే అంగట్లో అన్ని ఉన్నా అల్లుడి నోట్లో శని అన్న చందంగా ఉందీ పరిస్థితి. జిల్లా కేంద్రంలో అన్ని హంగులతో ఏర్పాటు చేసిన జిల్లా కేంద్ర ప్రభుత్వ ఆస్పత్రిలో అనాథలకు చికిత్సలు అందించడానికి వైద్యులు రారని వీరిని చూస్తే తెలుస్తుంది. ఆస్పత్రికి వచ్చిన వారిలో కొందరికి చికిత్స అందించడానికి సిబ్బంది ససేమిరా అంటున్న ఘటనలు ఒక్కొక్కటి వెలుగు చూస్తున్నాయి. రెండేళ్లుగా చికిత్స కోసం ఆస్పత్రిలో ఉన్న వృద్ధుల్లో కొందరు మృతి చెందగా మరి కొందరు చికిత్సలు అందక అవస్థలు పడుతున్నారు. చికిత్స పొందలేక, తినడానికి తిండి లేక నానా అవస్థలు పడుతు మంచాలకే పరిమిత మవుతున్నారు. వీరికి ఏమి జరిగిన గట్టిగా అరచిన వారి అరు పులు అందుకోలేని దూరంగా వీరు ఉంటున్నారంటే ఆస్పత్రి సిబ్బంది నిర్లక్ష్యం ఎం త ఉందో అర్థమవుతుంది. వీరంతా లావారీస్ వార్డులో నరకయాతన పడుతూ జీ వితం వెల్లదీస్తున్నారు. ఇక్కడ ఉన్నవారు ఎవరు, ఎక్కడి వారు వీరికి ఎవరు ఇక్కడ వదిలి పెట్టారు ఎవరికి తెలియదు. వీరిని ఇంత కాలం ఎందుకు వదిలి పె ట్టారు. వీరి రోదన అరణ్య రోదనగానే మిగిలిపోవాలా.. వీరికి చికిత్స చేసే నాథు డే లేడా అనే ప్రశ్నకు సమాధానం లేకుండానే బతుకుతున్నారు. మొన్నటివరకు సూపరింటెండెంట్‌గా కొనసాగిన డాక్టర్ ప్రతిమారాజ్ జల్సాలకు, ఉన్నతాధికారులను, ప్రజాప్రతినిధులను ప్రసన్నం చేసుకోవడానికి సరిపోయారేగాని ఇటువంటి వారిని పట్టించుకోలేదని పలువురు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా వీరికి చికిత్సలు చేసి మానవత్వం చాటుకోవాలని పలువురు కోరుతున్నారు.

కాల్వ భూమిని కబ్జా చేసిన రియల్ వ్యాపారి

● గ్రామస్థుల ఆందోళన ● పొక్లెయినర్‌తో చదును ● తహసీల్దార్‌కు ఫిర్యాదు చేసిన గ్రామస్థులు



నడిపల్లి శివారులో కాలువను చదును చేస్తున్న దృశ్యం



రియల్టర్‌పై చర్యలు తీసుకోవాలని ఆందోళన చేస్తున్న గ్రామస్థులు

డిచ్‌పల్లి, జనవరి 15 (ఆంధ్రజ్యోతి): నడిపల్లి శివారులో నిజామాబాద్- డిచ్‌పల్లి రహదారి పక్కన వ్యవసాయ పంట పొలాలకు సాగు నీరు అందించే కాలువను డిచ్‌పల్లి మండల కేంద్రానికి చెందిన ఓ రియల్ వ్యాపారితో కలిసి కాంగ్రెస్ నాయకులు కబ్జా చేశారు. దీంతో నడిపల్లి గ్రామ వీడీసీ సభ్యులు బుధవారం ఆందోళనకు దిగారు. కబ్జాకు గురైన కాలువను పొక్లెయిన్ సహాయంతో చదును చేయించారు. తహసీల్దార్ ప్రభాకర్‌ను కలిసి ఫిర్యాదు చేశారు. కాలువలో మట్టి పోసి కబ్జా చేయడం వల్ల పైభాగంలోని పంట పొలాలు మునిగి పోతున్నాయని, పంట పొలాలకు సాగు నీరు అందించే కాలువను కబ్జా చేయడం వల్ల పంట పొలాలకు సాగు నీరు అందకుండా పోతుందని తమ పంట పొలాలు ఎండిపోయే ఆస్కారం ఉంటుందని కబ్జా చేసిన కాంగ్రెస్ నాయకులు, రియల్ వ్యాపారిపై చర్యలు తీసుకోవాలని వారుడిమాండ్ చేశారు.

పచ్చలనడ్కుడలో గాలిపటాలు పంపిణీ



పచ్చలనడ్కుడలో గాలి పటాలను పంపిణీ చేస్తున్న రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ అన్వేష్‌రెడ్డి

వేల్పూర్, జనవరి 15 (ఆంధ్రజ్యోతి): మండలంలోని పచ్చల నడ్కుడ గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గాలిపటాల పంపిణీ కార్యక్రమాన్ని రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ అన్వేష్‌రెడ్డి ప్రారంభించారు. సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని స్థానిక కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో 200కు పైగా గాలిపటాలను యువకులకు, పిల్లలకు అన్వేష్‌రెడ్డి అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు గుడాల మోహన్, కిసాన్‌కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు టక్కారి గంగాధర్, నాయకులు నెహ్రూ, మండల భోజన్న, బోండ్ల సచిన్, సుశాంత్, శీను పాల్గొన్నారు.

ప్రమాదాలను నివారించాల్సిన బాధ్యత ప్రతీఒక్కరిది

● జాయింట్ ట్రాన్స్‌పోర్టు కమిషనర్ చంద్రశేఖర్‌గౌడ్

ఆర్మూర్‌రూరల్, జనవరి 15 (ఆంధ్రజ్యోతి): రహదారి ప్రమాదాలను నివారించాల్సిన బాధ్యత సమాజంలో ప్రతిఒక్కరిపై ఉందని జాయింట్ ట్రాన్స్‌పోర్టు కమిషనర్ మామిండ్ల చంద్రశేఖర్‌గౌడ్ అన్నారు. బుధవారం పట్టణంలోని ఎంవీఐ కార్యాలయం వద్ద జాతీయరోడ్డు భద్రత మాసోత్సవాల్లో భాగంగా వాహనదారులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా జాయింట్ ట్రాన్స్‌పోర్టు కమిషనర్ మామిండ్ల చంద్రశేఖర్‌గౌడ్ మాట్లాడుతూ 75శాతం రోడ్డు ప్రమాదాలు మానవ తప్పిదాల వల్ల జరుగుతున్నాయని, 25శాతం వాహన కండీషన్, రోడ్డు కండీషన్ లేకపోవడం వల్ల జరుగుతున్నాయన్నారు. త్రైమాసిక పన్ను చెల్లించని వాహనదారులు ఈ నెల 30వ తేదీలోపు చెల్లించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రవాణా శాఖ అధికారి ఉమా మహేశ్వర్‌రావు, డాక్టర్ మధుశేఖర్, ఎంవీఐలు వివేకానందరెడ్డి, రాహుల్ కుమార్, కిరణ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.



నందిపేటలో ఎమ్మెల్యేకు వ్యతిరేకంగా వెలిసిన పోస్టర్లు

నందిపేటలో పోస్టర్ల కలకలం

● ఎమ్మెల్యే రాకేష్‌రెడ్డి రావద్దంటూ హెచ్చరికలు

నందిపేట, జనవరి 15 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలో ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డికి వ్యతిరేకంగా వెలిసిన పోస్టర్లు కలకలం రేపాయి. ఏడాది గడిచిన ఏ అభివృద్ధి పనిచేయలేదంటూ ఆయనకు వ్యతిరేకంగా గుర్తుతెలియని వ్యక్తులు పలు ప్రధాన కూడళ్లలో, అలాగే వైన్స్‌ల వద్ద పోస్టర్లు వెలిశాయి. దీంతో బీజేపీ నాయకులు ఆందోళన చేపట్టారు. రూపాయికి ఆసుపత్రి వైద్యం ఎక్కడ? యువకులకు ఉపాధి ఏదీ? ఏడాదిలో ఊరికి పది ఇళ్లు సొంతగా ఎక్కడ కట్టించావు? హిందువులు అంటూ రెచ్చగొట్టి ఏ ఆలయాలకు విరాళాలు ఇచ్చావు? అంటూ పోస్టర్లు వెలిశాయి. అంతేగాకుండా హైదరాబాద్‌లోని ఎమ్మెల్యే ఇంటికి ప్రజలు ఎవరు రావద్దంటూ పేదవాళ్లను ఎందుకు చూలకనగా చూస్తున్నావ్? ఉపాధి కోసం విదేశాలకు ఎంత మంది యువకులను పంపావు? ప్రభుత్వ అధికారులతో దురుసుగా ప్రవర్తిస్తున్నావు ఎందుకు? అంటూ నందిపేటలో వెలిసిన పోస్టర్లను గుర్తు తెలియని వ్యక్తులు పేర్కొన్నారు. దీంతో బీజేపీ నాయకులు నందిపేట పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.

కాలభైరవ స్వామి ఆలయంలో వైభవంగా సింధూర పూజలు



రామారెడ్డి, జనవరి 15 (ఆంధ్రజ్యోతి): కామారెడ్డి జిల్లా కేంద్రానికి పది కిలో మీటర్ల దూరంలో ఉన్న రామారెడ్డి మండల కేంద్రం - ఇసన్నపల్లి గ్రామాల మధ్య వెలిసిన దక్షిణ కాశీగా విరాజిల్లుతున్న శ్రీ కాలభైరవ స్వామి ఆలయంలో మంగళవారం భక్తులతో కిటకిటలాడింది. ఈ సందర్భంగా ఆలయ గర్భగుడిలో పురోహితులు శ్రీనివాస్ శర్మ మంత్రోచ్చారణలతో పాలాభిషేకం, సింధూర, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రత్యేక క్యూలైన్ ద్వారా భక్తులు హాజరై మొక్కులు చెల్లించుకున్నారు. కోరిన కోర్కెలు తీర్చే విధంగా కొందరు వివిధ రకాల పూజలు నిర్వహించారు. కామారెడ్డి జిల్లా కేంద్రం నుంచి కొందరు మొక్కిన కోరికలు తీరాలని కోరుతూ 10 కిలోమీటర్ల దూరంలో ఉన్న ఆలయానికి పాదయాత్రతో తరలివచ్చి పూజలు నిర్వహించారు. భక్తులు కుంకుమ పూజలు, ప్రత్యేక పూజలు, దీపారాధన నిర్వహించారు. అనంతరం శనేశ్వర, నాగదేవత, శివాలయం, నవగ్రహాల గుడి దేవుళ్లకు మొక్కులు మొక్కి పూజలు నిర్వహించారు. అంతకు ముందు ఆలయం వెనుక ఆవరణలో గల బావి నీటితో స్నానాలు చేసి తడి బట్టలతో భైరవుని గర్భగుడిలో తడిపూజలు నిర్వహించారు. ఒక్కొక్కరు ఒక్కో విధంగా భక్తులు హాజరై కట్నకానుకలు సమర్పించారు. ఈ సందర్భంగా కామారెడ్డి జిల్లా కేంద్రానికి చెందిన అయ్యప్పస్వాములు, భక్తులు శ్రీ కాలభైరవ స్వామి ఆలయం వరకు పాదయాత్ర నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ సూపరింటెండెంట్ బుర్ల ప్రభురాంచంద్రం గుప్తా, ఎస్ఐ నరేష్, వివిధ శాఖల అధికారులు, వ్యాపారులు, రాజకీయ నాయకులు, ఆలయ జూనియర్ అసిస్టెంట్ లక్ష్మణ్, కామారెడ్డి ఏఎంసి డైరెక్టర్ దోమ కొండ శ్రీనివాస్ గుప్తా, ఆర్య వైశ్య అన్నదాన సత్రం అధ్యక్షుడు గంజి సతీష్ గుప్తా, వైద్యులు పాల్గొన్నారు.

బడిబయట బాల్యం.. చదువుకు దూరం!

● పనుల్లో మగ్గుతున్న బాల్యం ● బడిబయట పిల్లల సర్వేను చేపడుతున్న విద్యాశాఖ



బడి బయట పిల్లల సర్వే చేపడుతున్న విద్యాశాఖ సిబ్బంది

కామారెడ్డిటౌన్, జనవరి 15 (ఆంధ్రజ్యోతి):విద్యాబుద్దులు నేర్వాల్సిన పిల్లల బాల్యం ఇటుక బట్టీలు, కూలీ పనులు, వ్యాపారుల, చెత్తకుండీల వద్దే మగ్గుతుంది. తల్లిదండ్రుల ఆర్థిక పరిస్థితి దృష్ట్యా చిన్నతనం నుంచే కుటుంబపోషణ భారాన్ని మోస్తున్నారు. పుస్తకాలు పట్టాల్సిన చేతులలో సుత్తెలు, తట్టలు, భుజానికి సంచులు కనిపిస్తున్నాయి. ఇలాంటి వారిని గుర్తించేందుకు ప్రభుత్వం ప్రతి యేటా బడిబయట పిల్లల సర్వేను చేపడుతుంది. ఇందులో భాగంగా ఈ నెల 30 వరకు విద్యాశాఖఅధికారులు, సిబ్బంది ఈ ప్రక్రియను కొనసాగించి బడిబయట పిల్లలను గుర్తించే పనిలో పడ్డారు. చిన్నపిల్లలతో పనులుచేయించవద్దని వారి చిట్టిచేతులు చక్కని రాతలు రాయాలి కాని సుత్తెలు, తట్టలు మోయొద్దని నిర్బంధ విద్యను చేపట్టేలా చర్యలు తీసుకుంటున్నామని విద్యాశాఖాధికారులు పేర్కొంటున్నారు. ఎవరైన చిన్నపిల్లలను పనులలో పెట్టుకుంటే చట్టప్రకారం శిక్షలు వేస్తామని చెబుతున్న వ్యాపారులు మాత్రం తక్కువ జీతంకు పనిచేస్తున్నారు కదా అని చిన్నపిల్లలను పనులకు పెట్టుకుంటున్నారనే విమర్శలు వ్యక్తం అవుతున్నాయి.

ఈ నెల 30 వరకు సర్వే

రైట్ టూ ఎడ్యుకేషన్ యాక్ట్ ప్రకారం 6-14 ఏళ్ల పిల్లలకు ప్రభుత్వం ఉచిత నిర్బంధ విద్యను అందిస్తోంది. అయిన చాలామందితల్లిదండ్రులు తమ ఆర్థిక పరిస్థితుల దృష్ట్యా లేక జీవనోపాధి కోసం ఇతర ప్రాంతాలకు వలస వెళ్లడంతో పిల్లల చదువు మధ్యలోనే మాన్పించేస్తున్నారు. పిల్లలు కూడా తల్లిదండ్రులు పనిచేసే చోటే ఉంటూ బడికి దూరమవుతున్నారు. ఇలాంటి వారి కోసం ప్రతి మండలం, ప్రతినివాస ప్రాంతం, ప్రతిఇల్లును క్షేత్రస్థాయిలో సందర్శించి సర్వే నిర్వహిస్తున్నారు. ఈనెల 3 నుంచి ఈ సర్వే కొనసాగుతుండగా 30 వరకు జిల్లాలోని అన్ని మండలాల్లో పూర్తిచేయనున్నట్లు తెలిపారు.జిల్లాలో ఇతరరాష్ట్రాల నుంచి వచ్చిన వారితో పాటు నిరుపేదల కుటుంబాలే ఎక్కువ. పేదకుటుంబాలకు చెందిన బాలలు బడికి వెళ్లాల్సిన సమయంలో బయట కన్పిస్తున్నారని విద్యాశాఖాధికారులు పేర్కొంటున్నారు.

పనిచేసే చోటే ఎక్కువ

జిల్లాలో ఎక్కువగా ఇటుక బట్టిలు, ఇనుప వస్తువులు తయారిదారులు, రోడ్డుసైడ్ వ్యాపారం చేసే వారి వద్ద పనిచేసే వారు ఎక్కువగా ఉన్నారు. మహారాష్ట్ర, బీహర్, ఒడిశా, యూపి రాష్ట్రాల నుంచి కూలీ పనుల కోసం వలస వస్తుంటారు.స్థానికంగా వ్యవసాయకూలీలుగా, ఇటుక బట్టిలు, పౌల్ట్రిఫారంలు, భవన నిర్మాణ రంగంలో ఉపాధి పనులు చేస్తుంటారు. దీంతో బడిమానేసిన వారిలో వీరి పిల్లలే ఎక్కువగా ఉంటున్నారు.ముఖ్యంగా ఇటుక బట్టిలు, పంట చేన్లలో, ఇనుప వస్తువులు తయారి,అమ్మకాలు జరిపే వారిపై కఠిన చర్యలు తీసుకుంటేనే విద్యార్థులు బడిబాట పట్టె అవకాశాలు ఉన్నాయని విద్యావంతులు పే ర్కొంటున్నారు. ఈ అంశంపైన సైతం దృష్టిసారిస్తామని పిల్లలను బడిబయట ఉంచకుండా చూడాలని తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ నిర్వహించినట్లు విద్యాశాఖధికారులు తెలిపారు.

తల్లిదండ్రులు సహకరించాలి

● రాజు, డీఈవో,కామారెడ్డి

బడిబయట బాల్యం ఉండకూడదనే ప్రభుత్వం 6-14 ఏళ్ల వయస్సు గల పిల్లలను ఉచిత నిర్బంధ విద్యను అందజేస్తుంది. ప్రతీయేటా ఈ సర్వే నిర్వహిస్తున్న పనులు చేస్తున్న చోటే పిల్లలు ఎక్కువగా బడులకు వెళ్లకుండా కనిపిస్తున్నారు. అట్లాంటి వారి కోసం త్వరలో ప్రత్యేక ప్రణాళిక తయారుచేసే విధంగా కృషిచేస్తాం. జిల్లాలో ఈనెల 30 వరకు సీఆర్‌పీలచే సర్వే నిర్వహించి బడిబయట పిల్లలను గుర్తిస్తున్నాం. తల్లిదండ్రులు తమ పిల్లలను బడులకు పంపేందుకు సహకరించాలి.

అంబరాన్నంటిన సంక్రాంతి సంబరాలు



కామారెడ్డిలో ముగ్గుల పోటీ



దోమకొండలో ముగ్గులు వేస్తున్న మహిళలు



బహుమతులు ప్రధానం చేస్తున్న ఎమ్మెల్యే పోచారం



పెద్దకొడప్‌గల్‌లో సందేశాత్మక ముగ్గు

దోమకొండ,(బీబీపేట): దోమకొండ, బీబీపేట మండలాల్లో మంగళవారం సంక్రాంతి పండగ సందర్భంగా ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. పట్టణాలలో స్థిరపడిన కుటుంబ సభ్యులు, ఉద్యోగస్థులు వరుస సెలవులు రావడంతో పల్లెలకు చేరుకుని సంక్రాంతి సంబరాల్లో పాల్గొన్నారు.

భిక్కనూరు: మండలకేంద్రంతో పాటుగా మండలంలోని అన్ని గ్రామాల్లో సంక్రాంతి పండుగను మంగళవారం మండల ప్రజలు ఆనందోత్సహాల నడుమ ఘనంగా జరుపు కున్నారు. పండుగ సందర్భంగా ఉదయాన్నే గ్రామాల్లో మహిళలు, యువతులు నూతన వస్త్రాలను ధరించి వారివారి వాకిళ్లలో రకరకాల ముగ్గులు వేసి వాటిని తీరోక్క రంగులతో తీర్చిదిద్దారు. ఉదయం నుంచే యువకులు గాలిపటాలను పోటాపోటీగా డీజే సౌండ్స్ మధ్య ఎగురవేస్తూ కేరింతలు కొడుతూ నృత్యాలు చేశారు. ఆయా గ్రామాల్లో ఇళ్ల ముందు బొమ్మరిల్లును కట్టి అందులో పాలు పొంగించి మట్టి పాత్రల్లో భోజనాలు తయారు చేసి చిన్నారులు ఒక్కచోట చేరి వాటిని ఆరగించారు. అనంతరం కుటుంబసభ్యులతో సంతోషంగా గడిపి పిండి వంటలు, సహపంక్తి బోజనాలు చేశారు. మండలకేంద్రంతో పాటుగా మండలంలోని పలు గ్రామాల్లో వాలీబాల్, కబడ్డీ క్రికెట్, ముగ్గుల పోటీలను నిర్వహించి నిర్వాహకులు విజేతలకు షీల్డ్, నగదు బహుమతులను అందజేశారు. కాగా కనుమ సందర్భంగా మండలంలోని అన్నిగ్రామాల్లో తమ వాకిళ్ల ముంగిట మహిళలు వేసి నరథం ముగ్గులు ఆకట్టుకున్నాయి.

బిచ్కుంద: మండలంల సంక్రాంతి సంబరాలను ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. మంగళవారం పంటచేన్లలో గుడిసె ఏర్పాటుచేసి లక్ష్మీదేవి తీపి వంటకాల నైవేద్యం పెట్టి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఇంటి ముందు మహిళలు రంగురంగుల ముగ్గులు వేసి ఆకట్టుకున్నారు. చిన్నపెద్ద తేడా లేకుండా గాలిపటాలు ఎగురవేసి సంబరాలు జరుపుకున్నారు.

రామారెడ్డి: మండల కేంద్రంతో పాటు రెడ్డిపేట్, పోసానిపేట్, అన్నారం, ఇసన్నపల్లి, మద్దికుంట, తదితర గ్రామాల్లో, తండాల్లో మంగళవారం అంగరంగ వైభవంగా ఇంటి ముందర మహిళలు, యువతులు ముగ్గులు వేసి తెలంగాణ పద్ధతులను చాటుకున్నారు. ఒకరికొకరు పోటాపోటీగా రంగులతో కూడిన హరివిల్లు ఆనందం వ్యక్తం చేశారు.

పెద్ద కొడప్‌గల్: జుక్కల్, పెద్ద కొడప్‌గల్ మండల కేంద్రాలతో పాటు మండలాలలోని ఆయా గ్రామాలలో సంక్రాంతి సంబరాలు అంబరాన్నంటాయి. జీవనాధారం పట్నం వెళ్లిన జనాలంతా పండుగ కోసం పల్లెలకు రావడంతో పల్లెలన్నీ జనాలతో నిండిపోయాయి. ఇక పండుగ సందర్భంగా చిన్నారులు పతంగిలతో ఆటలు ఆడితే, యువతులు పండుగ సందర్భంగా తమ వాకిళ్లలో వివిధ రకాలుగా ముగ్గులు వేశారు. ఈ ముగ్గులలో పలువులు యువతులు పలు సందేశాలకు సంబంధించిన ముగ్గులు వేశారు. సోషల్ మీడియాకు అడిక్ట్ కావద్దంటూ, వివిధ దేవతాకారాలకు సంబంధించి, ప్రాచీన వైభవాన్ని చాటే ముగ్గులను వేశారు. దీంతో పాటుగానే కొన్ని గ్రామాల హనుమాన్ ఆలయాల వద్ద కోలాటం, జడకొప్పు వంటి ప్రాచీన సాంప్రదాయాన్ని కొనసాగించే ఆటలు ఆడారు. మూడు రోజుల పాటు గ్రామాలలో పండుగ వాతావరణం నెలకొంది.

లింగంపేట: మండలంలో మంగళవారం సంక్రాంతి పండుగను ఘనంగా నిర్వహించారు. మహిళలు ఉదయం నుంచి వాకిళ్లను ముగ్గుల్లతో అలంకరించారు. ఆలయాలకు వెళ్లి ప్రత్యేక పూజలు చేశారు. రకరకాల పిండి వంటలు చేసుకుని ఆరగించారు.ఈ సందర్భంగా మండల కేంద్రంలో ఎమ్మెల్యే మదన్‌మోహన్ రావు సూచనల మేరకు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నారాగౌడ్ ఆధ్వర్యంలో ముగ్గుల పోటిలను నిర్వహించారు. పోటిలలో గెలిచిన వారికి బహుమతులను అందించారు. మొదటి బహుమతి ఐదుతులాల వెండి కడియంను హేమశ్రీ, ద్వితీయ బహుమతి మూడు తులాల వెండి కడియం ఆకుల నవ్య, మూడో బహుమతి రెండు తులాల వెండి కడియంను మౌనికలు,నాల్గోవ బహుమతి గుజ్జరి సుప్రియలు గెలుచుకొనగా వారికి ఎస్ఐ సుధాకర్ చేతుల మీదుగా అందించారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటి వైస్ చైర్మన్ రాజు,నాయకులు ఎల్లమయ్య, భైరయ్య, రఫిక్, అశోక్, ప్రసాద్ గౌడ్, లక్ష్మీనారాయణ, నాగేష్, రాజు పాల్గొన్నారు.

బీర్కూర్: మండలంలో ప్రజలు సంక్రాంతి సంబరాలను ఘనంగా జరుపుకున్నారు. కొత్త బట్టలు ధరించి ఆలయాల్లో ప్రత్యేక నిర్వహించారు. సోమవారం భోగి మంటలతో ప్రారంభమైన సంక్రాంతి సంబరాలు మూడు రోజుల పాటు కొనసాగాయి. పెద్దలు, యువకులు, పిల్లలు గాలిపటాలు ఎగురవేసి సందడి చేశారు. మహిళలు ఇళ్ల ముందు వేసిన రంగురంగుల ముగ్గులు అందరినీ ఆకట్టుకున్నాయి. రైతు నగర్ గ్రామంలో సామూహికంగా సంక్రాంతి వేడుకలను జరుపుకున్నారు. ఈ వేడుకలకు ఎమ్మెల్యే పోచారం శ్రీనివాసరెడ్డి, రాష్ట్ర ఆగ్రో చైర్మెన్ బాల్‌రాజ్, మాజీ మంత్రి వెంకటేశ్వర రావులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. పెద్దలు, యువకులు, యువతులు, మహిళలకు ఆటా పోటీలు నిర్వహించారు. గెలుపొందిన విజేతలకు మాజీ మంత్రి వెంకటేశ్వర రావు, బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాసరెడ్డి, రాష్ట్ర ఆగ్రో చైర్మెన్ కాసుల బాల్‌రాజ్‌లు బహుమతులను ప్రదానం చేశారు.

అయ్యప్ప ఆలయంలో ప్రత్యేక పూజలు

కామారెడ్డిటౌన్, జనవరి 15 (ఆంధ్రజ్యోతి): కామారెడ్డి పట్టణంలోని అయ్యప్పస్వామి ఆలయంలో మంగళవారం సంక్రాంతి పండుగను పురస్కరించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం సుప్రభాతసేవ, గణపతిహోమం, స్వామివారికి అభిషేకాలు, అర్చనలు, పడిపూజతో పాటు భక్తులకు అన్నప్రసాద వితరణ చేపట్టారు. సాయంత్రం స్వామివారికి ఊం జల్ సేవ, స్వామివారి ఊరేగింపు,భజన,దీపాలంకరణ చేపట్టి రాత్రి జ్యోతిదర్శన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆలయకమిటి అధ్య క్షుడు శ్రీనివాస్, ప్రధానకార్యదర్శి గోనె శ్రీనివాస్, పట్నంరమేష్‌లక్ష్మన్, రా జేందర్, చీలశ్రీనివాస్, నీలరాజు,మోత్కురి శ్రీనివాస్ పాల్గొన్నారు.

ప్రభుత్వ పథకాల అమలుపై అధికారుల సమీక్ష



పథకాల అమలుపై సమీక్షిస్తున్న అధికారులు

పెద్దకొడప్‌గల్, జనవరి 15 (ఆంధ్రజ్యోతి): రానున్న రోజుల్లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయనున్న ప్రభుత్వ పథకాల అమలుపై బుధ వారం జుక్కల్ తహసీల్దార్ కార్యాలయంలో అధికారులు సమీక్ష నిర్వహిం చారు. జనవరి 26 నుండి ప్రారంభం కానున్న రైతు భరోసా, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం, నూతన రేషన్ కార్డుల మంజూరు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా తదితర పథకాలపై సమీక్ష నిర్వహించారు. ప్రభుత్వ ఆదేశాల ప్రకారం అర్హుల వివరాల గుర్తింపు కోసం క్షేత్రస్థాయిలో నిర్వహించాల్సిన సర్వే తీరు, సర్వే నిర్వహించేందుకు అవసరమైన సిబ్బంది కేటాయింపు తదితర అంశాలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ హిమబిందు, ఎంపీడీ వో శ్రీనివాస్, ఎంపివో రాము, వ్యవసాయాధికారి మహేశ్వరి పాల్గొన్నారు.

క్రికెట్ టోర్నమెంట్‌ను ప్రారంభించిన మున్సిపల్ చైర్మన్

ఎల్లారెడ్డి, జనవరి 15 (ఆంధ్రజ్యోతి): ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలోని ఆర్టీసీ బస్ డిపో స్థలంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కురుమ సాయిబాబా వారి తల్లిదండ్రుల జ్ఞాపకార్థం నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్‌ను బుధ వారం మున్సిపల్ చైర్మన్ పద్మ శ్రీకాంత్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సాయిబాబా, కౌన్సిలర్ నీలకంఠం, పట్టణ అధ్యక్షుడు వినోద్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు విద్యాసాగర్, సుభాష్ అప్ప, ఆశ మొల్ల, సాయిబాబా, ఎన్ఎస్‌యుఐ మండల అధ్యక్షుడు నాగం శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

అయ్యప్ప ఆలయానికి విద్యుత్ సరఫరా నిలిపివేయడం బాధాకరం

సదాశివనగర్, జనవరి 15 (ఆంధ్రజ్యోతి): సదాశివనగర్‌లో నూతనంగా నిర్మిస్తున్న ఆలయం వద్ద సోమవారం రాత్రి అయ్యప్ప స్వాములు భిక్ష సమయంలో విద్యుత్ నిలిపివేయడం బాధకరమని పలు రాజకీయపార్టీలతో పాటు గ్రామస్తులు పేర్కోంటున్నారు. నూతనంగా నిర్మిస్తున్న ఆలయానికి విద్యుత్ సరాఫరాకావాలని స్థానిక ఎమ్మెల్యేకు విన్నవించడంతో విద్యుత్ సదుపాయం కల్పించేలా చర్యలు తీసుకున్నారు. అయితే ఫిబ్రవరి నెలలో న స్వామివారి ప్రాణ ప్రతిష్ఠ సందర్భంగా కరపత్రాలను పంపిణీచేసే విషయంలో కాంగ్రెస్ పార్టీలోని అంతర్గత కుమ్ములాటలు ప్రారంభం కావడంతో విద్యుత్ సరాఫరా నిలిపివేశారని పలువురు ఆరోపిస్తున్నారు.ఈ విషయంపై బీఆర్ఎస్, బీజేపీ నాయకులతో పాటు గ్రామస్తులు మండిపడుతున్నారు. అయ్యప్ప స్వాములతో పాటు ప్రజలకు ఇబ్బందులు కలిగించేలా విద్యుత్ నిలిపివేసిన విద్యుత్ శాఖ అధికారులపై తగిన విచారణ జరిపి శాఖపరమైన చర్యలు తీసుకోవాలని ఆయా పార్టీల నాయకులు డిమాండ్ చేస్తున్నారు.

రేషన్ కార్డు దరఖాస్తులను పకడ్బందీగా సర్వే చేయాలి

● ఎల్లారెడ్డి ఆర్డీవో మన్నె ప్రభాకర్

ఎల్లారెడ్డి, జనవరి 15 (ఆంధ్రజ్యోతి): రే షన్ కార్డు కొరకు దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారుల వివరాల ను పకడ్బందీగా సర్వే చేయాలని ఎల్లారెడ్డి ఆర్డీవో మన్నే ప్రభా కర్ అన్నారు. బుధ వారం మండల పరి షత్ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల నిర్వహించిన సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేలో రేషన్ కార్డుల కొరకు దరఖాస్తు చేసుకున్న వారి వివరాలను గ్రామాలలో ఇంటింటికి తిరిగి పకడ్బందీగా సర్వే చేసి నివేదికను అందజేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ అల్లం మహేందర్ కుమార్, ఇంచార్జి ఎంపీడీవో ప్రకాష్, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

వాలీబాల్ విన్నర్‌గా వీరాపూర్ జట్టు



వాలీబాల్ విన్నర్ జట్టుకు ట్రోఫీ అందజేస్తున్న దృశ్యం

బీర్కూర్, జనవరి 15 (ఆంధ్రజ్యోతి): బీర్కూర్ మండలం కిష్టాపూర్ గ్రామంలో స్వామి వివేకానంద యూత్ ఆధ్వర్యంలో మూడు రోజుల పాటు మండల స్థాయి వాలీబాల్ టోర్నమెంట్ నిర్వహించారు. ఈ టోర్నమెంట్‌లో వీరాపూర్ గ్రామ జట్టు విన్నర్‌గా నిలిచింది. కిష్టాపూర్ జట్టు రన్నర్‌గా నిలిచింది. ఇదిలా ఉండగా బుధవారం విన్నర్‌గా నిలిచిన వీరాపూర్ గ్రామ జట్టుకు పది వేల ప్రైజ్ మనీతో పాటు టోర్నమెంట్ ట్రోఫీని అందజేశారు. అలాగే రన్నరగా నిలిచిన కిష్టాపూర్ జట్టుకు ఐదు వేల ప్రైజ్ మనీని అందజేశారు.

జీజీహెచ్‌లో పేషంట్ హల్‌చల్



ఆసుపత్రిలో హల్‌చల్ చేస్తున్న ప్రమోద్

కామారెడ్డిటౌన్, జనవరి 15 (ఆంధ్రజ్యోతి): కామారెడ్డి ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో బుధవారం తెల్లవారుజామున ఓ చికిత్సపొందుతున్న పేషంట్ హల్‌చల్ చేశాడు. చేతులో కత్తెరను పట్టుకుని ఆసుపత్రిలోని ఆయా విభాగాలకు తిరుగుతూ అందరిని భయభ్రాంతులకు గురిచేశాడు. దీంతో అవుట్ పోస్టులో ఉండే కానిస్టేబుల్ లక్ష్మణ్, ఆసుపత్రి సిబ్బంది కలిసి సదరు వ్యక్తిని బంధించారు. ఆసుపత్రి సిబ్బంది తెలిపిన వివరాల ప్రకారం...ఈనెల 12 న కామారెడ్డి పట్టణంలోని పాత బస్టాండ్ ప్రాంతంలో నివాసం ఉండే ప్రమోద్ అనే యువకుడు పురుగుల మందు తాగి ప్రభుత్వ ఆసుపత్రిలోని ఐసీయూలో చికిత్స తీసుకుంటున్నాడు. అయితే అతనికి నిత్యం మద్యం, కల్లు సేవించే అల వాటు ఉండడంతో చికిత్స సమయంలో అవి అందలేదు.దీంతో రెండురోజులుగా పిచ్చిగా ప్రవర్తించడం మొదలుపెట్టాడు. అయిన వైద్యసిబ్బంది అతనికి చికిత్స అందిస్తు వ చ్చారు. కాని బుధవారం ఏకంగా ఐసీయూలో ఉన్న కత్తెరను తీసుకుని సిబ్బందిని, అక్కడ ఉన్న వారిని బెదిరిస్తు బయటకు పరుగులు తీశాడు. అక్కడి నుంచి సాధారణ ప్రసవాలు చేసే గదికి వెళ్లి అక్కడ గ్లాస్ డోర్ పగలగొట్టి గొళ్లం పెట్టుకున్నాడు. ప్రసవగదిలో ఉన్న మహిళలు,నర్సింగ్ సిబ్బంది భయభ్రాంతులకు గురయ్యారు. దీంతో సిబ్బంది అప్రమత్తమై అవుట్‌పోస్టులో ఉన్న కానిస్టేబుల్ లక్ష్మన్‌కు సమాచారం చేరవేయడంతో అతను సిబ్బంది సహాయంతో ప్రమోద్‌కు నచ్చజెప్పే ప్రయత్నం చేసినప్పటికి ప్రమోద్ వినకుండా చేతులో కత్తెరతో హల్‌చల్‌చేస్తూనే ఉన్నాడు. కొద్దిసేపటి తర్వాత చాకచక్యంగా కానిస్టేబుల్, సిబ్బంది అత నిని బంధించి అక్కడి నుంచి బయటకు తరలించారు.

పోలీసుల అదుపులో నమ్మించి మోసం చేసిన వ్యక్తి?

నిజాంసాగర్, జనవరి 15 (ఆంధ్రజ్యోతి): మాయ మాటలు చెప్పి ఒంటిపై ఉన్న బంగారు ఆభరణాలు దోపిడీ చేసిన కేసులో పోలీసులు ఓ వ్యక్తిని అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం. వివరాలు ఇలా ఉన్నాయి. ఈనెల 12వ తేదీన నిజాంసాగర్ మండలం మంగళూరు గ్రామానికి చెందిన గైని లచ్చవ్వ, గైని విఠల్ ఇరువురు కాలినడకన స్వగ్రామానికి కుంటకట్ట పైనుంచి వెళ్తుండగా ఎక్సెల్‌పై ఉన్న ఓ వ్యక్తి వీరికి తారసపడ్డాడు. ఇరువురిని స్వగ్రామంలో ఎక్సెల్ పై తెస్తానని నమ్మించారు. ఎక్సెల్ పై ఉన్న వ్యక్తి గైని విఠల్ ఇరువురు కలిసి ఎక్సెల్ పై పిట్లం మండల కేంద్రంలో ఉన్న మద్యం షాప్‌కు వెళ్లి మద్యము కొనుగోలు చేశారు. పిట్లం సమీపంలో ఉన్న కుంటకట్టపై ముగ్గురు కలిసి మద్యం సేవించారు. ఇక మిమ్మల్ని స్వగ్రామంలో దింపుతానని ముగ్గురు కలిసి ఎక్సెల్‌పై పయనం అయ్యారు. ఎక్సెల్ నడిపే వ్యక్తి నిజాంసాగర్ వైపు తీసుక వెళుతూ వడ్డేపల్లి శివారులో గల స్టోన్ క్రషర్ మైదాన్ లోనికి ఎక్సెల్‌ను మలిపాడు. ఇది గమనించిన గైని లచ్చవ మంగళూరు గ్రామం ఇక్కడ లేదని తెలుపడంతో తిరిగి మంగళూరు గ్రామానికి ప్రయాణం సాగించారు. అటవీ ప్రాంతంలో ముగ్గురు కలిసి మళ్లీ మద్యం సేవించారు. మద్యం మత్తులో లచ్చవ్వ విట్టల్ ఉండడంతో గుర్తుతెలియని వ్యక్తి లచ్చవ్వపై ఉన్న గుళ్లను, చెవి నాగులను లాక్కొని పారిపోయాడు. దీంతో గైని లచ్చవ్వ పోలీసులకు ఫిర్యాదు చేసింది. నిజాంసాగర్ పోలీసులు విచారణ ప్రారంభించి అనుమానితుడైన ఓ వ్యక్తిని అదుపులోని తీసుకొని విచారణ జరుకుతున్నట్లు తెలిసింది. ఇదే రహదారిపై వారం రోజుల కిందట నర్సింగ్ రావు పల్లి గ్రామానికి చెందిన ఓ వ్యక్తిని మఫ్టీ పోలీసులమని నమ్మించి ఆరుమాసాల బంగారు ఉంగరాన్ని దొంగిలించిన విషయము తెలిసింది. పిట్లం పోలీస్ స్టేషన్‌లో ఈ ఘటనలపై కేసు నమోదైంది.


పెద్దమల్లారెడ్డిలో బైక్ దహనం

భిక్కనూరు, జనవరి 15 (ఆంధ్రజ్యోతి): మండలంలోని పెద్దమల్లారెడ్డి గ్రామంలో సంక్రాంతి రోజున గుర్తుతెలియని దుండగులు దుశ్చర్యకు పాల్పడ్డారు. బాధితుడు, గ్రామస్థుల కథనం ప్రకారం గ్రామానికి చెందిన బాల్‌రాజు ఎప్పటిలాగే తన బైక్‌ను సోమవారం రాత్రి ఇంటిఎదుట పార్క్ చేశాడు. మంగళవారం తెల్లవారుజామున బైక్‌కు గుర్తుతెలియని దుండగులు నిప్పంటించడంతో పెద్దఎత్తున మంటలు చెలరేగి బైక్ పూర్తిగా దహనం కాగా ఇల్లుకు సైతం స్వల్పంగా మంటలు వ్యాపించాయి. విషయం గమనిం చిన చుట్టుపక్కల వారు బాల్‌రాజును లేపి మంటలు ఆర్పివే శారు. చుట్టుపక్కల వారు గమనించడంతో పెద్ద ప్రమాదమే తప్పింది. దీంతో బాధితుడు బాల్‌రాజు పోలీసులకు ఫిర్యాదు చేయ్యడంతో కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు భిక్కనూరు ఎస్సై ఆంజనేయులు తెలిపారు.

నాగిరెడ్డిపేటలో ముగిసిన క్రికెట్ టోర్నీ

నాగిరెడ్డిపేట, జనవరి 15 (ఆంధ్రజ్యోతి): కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన మండలస్థాయి క్రికెట్ టోర్నీ క్రీడలు మంగళవారం ముగిశాయి. మొదటి బహుమతిని పోచారం క్రికెట్ జట్టు కైవసం చేసుకోగా, ద్వితీయ బహుమతిని జప్తి జాన్కంపల్లి క్రికెట్ జట్టు కైవసం చేసుకుంది. గెలుపొం దిన క్రీడా జట్లకు ఎల్లారెడ్డి మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ రజితా వెంకట్రామ్‌రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీధర్ గౌడ్‌తో కలిసి బహుమతులు ప్రధానం చేశారు. మొదటి బహుమతి గెలుపొందిన పోచారం జట్టుకు రూ.7,777 నగ దుతో పాటు షీల్డ్‌ను, ద్వితీయ బహుమతి గెలుపొందిన జప్తి జాన్కంపల్లి జట్టుకు రూ.5,555 నగదుతో పాటు షీల్డ్ ను బహుకరించారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శ్రీధర్‌గౌడ్, నాగిరెడ్డిపేట మాజీ సర్పంచ్ విఠల్‌రెడ్డి, మండల మైనారిటీ అధ్యక్షులు ఇమామ్, కాంగ్రెస్ నాయకులు నరసింహారెడ్డి, ఫారూఖ్, గులామ్ హుస్సేన్, నగేష్, షాహీద్, శ్రీరామగౌడ్ పాల్గొన్నారు.

సీసీ కెమెరాల ఏర్పాటుకు ముందుకురావడం హర్షణీయం:ఎస్సై



మాట్లాడుతున్న ఎస్సై రంజిత్

సదాశివనగర్, జనవరి 15(ఆంధ్రజ్యోతి): మండలంలోని మోడెగాంలో సీసీ కెమెరాల ఏర్పాటు చేసుకోవడానికి గ్రామస్తులు ముందుకురావడం హర్షించదగిన విషయమని ఎస్సై రంజిత్ తెలిపారు. గ్రామంలో సీసీకెమెరాల ఏర్పాటుచేసుకోవడానికి రూ.50 వేలు గ్రామస్థులు అందించారని తెలిపారు. ప్రధాన కూడళ్ల వద్ద గ్రామ ముఖద్వారం వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటుచేస్తామని తెలిపారు. అనుకొని సంఘటనలు జరిగినప్పుడు సీసీకెమెరాలు ఉపయోగపడుతాయని తెలిపారు.

నేడు ఎల్లారెడ్డిలో క్రికెట్ టోర్నమెంట్

ఎల్లారెడ్డి, జనవరి 15 (ఆంధ్రజ్యోతి): నేడు ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం పక్కన సత్యం టౌన్‌షిప్ వెంచర్ కబడ్డీ టోర్నమెంట నిర్వహించనున్నట్లు ఎల్లారెడ్డి మాజీ మున్సిపల్ చైర్మన కుడుముల సత్యనారాయణ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంక్రాంతి పండుగ సందర్భంగా ఎమ్మెల్యే మదన్ మోహనరావు ఆదేశాల మేరకు నిర్వహించనున్నట్లు తెలిపారు. కబడ్డీ టోర్నమెంట్‌లో ఎల్లారెడ్డి పట్టణ, గ్రామీణ ప్రాంత యువకులు, క్రీడాకారులు భారీ సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పేర్కొన్నారు. విజేతలుగా నిలిచిన వారికి మొదటి బహుమతి రూ.51 వేలు, రెండో బహుమతి రూ.21 వేలు, మూడో బహుమతి రూ.11 వేలు ఉంటుందని ఈ అవకాశాన్ని క్రీడాకారులు సద్వినియోంగిచుకోవాలని కోరారు.

మున్నూరు కాపు నూతన క్యాలెండర్ ఆవిష్కరణ

రామారెడ్డి, జనవరి 15 (ఆంధ్రజ్యోతి): కామారెడ్డి మండల మున్నూరు కాపు అధ్యక్షులు కొమ్మిరెడ్డి పెద్ద నారాయణ, కల్కి శ్రీధర్ ఆధ్వర్యంలో బుధవారం రామారెడ్డి మున్నూరు కాపు మండల క్యాలెండర్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా కామారెడ్డి మండలం మున్నూరు కాపు అధ్యక్షులు కోమటి శెట్టి పెద్ద నారాయణ మాట్లాడుతూ మున్నూరు కాపు పెద్దలు యువకులు కలిసి అన్ని రంగాల్లో రాణించినప్పుడే విజయం చేకూరుతుందన్నారు. ఎలాంటి విభేదాలు తయారుచేయకుండా విధులు సక్రమంగా నిర్వహించాలని కోరారు. కార్యక్రమంలో రామారెడ్డి మండల అధ్యక్షులు కడెం శ్రీకాంత్, ప్రధాన కార్యదర్శి కాల హనుమాన్‌లు, కోశాధికారి, దప్పురి స్వామి, ప్రచార కార్యదర్శి బండి లింగం, గౌరవ అధ్యక్షులు పైడాకుల కృష్ణ, మండల యూత్ అధ్యక్షులు నేరెళ్ల నాగరాజు, బండారు చంద్రశేఖర్, ఎంబరిశంకర్, కాసర్ల మారుతి, ల్యాగల మహిపాల్, నేరెళ్ల రాజు, శెట్టిపల్లి రాజు, ఎర్రోళ్ల రాజయ్య, గోవింద్ స్వామి, గాండ్ల నర్సింలు, రాజేందర్, రాములు, గంగారం, లింబయ్య, రమేష్, స్వామి, లింగం, నవీన్, రాజు, బాలయ్య, రమేష్, సంతోష్, చిన్న గంగారం, నర్సింలు పాల్గొన్నారు.

పేదలకు సంక్షేమ పథకాలు అందించడమే ప్రభుత్వ లక్ష్యం

తాడ్వాయి, జనవరి 15 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న సంక్షేమ అభివృద్ధి పథకాలను ప్రతి పేదవాడికి అందించడమే లక్ష్యంగా పనిచేయాలని మండల అభివృద్ధి అధికారి సయ్యద్ సాజిద్ అలీ అన్నారు. ఈయన బుధవారం మండల కేంద్రంలో పరిషత్ కార్యాలయంలో మండల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ప్రభుత్వం ప్రవేశ పెడుతున్న ఇందిరమ్మ ఇల్లు కొత్త రేషన్ కార్డుల జారీ రైతు భరోసా వంటి పథకాలపైన అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించి మాట్లాడారు. కార్యక్రమంలో మండల తహసీల్దార్ రహీముద్దీన్, ఎంపీఓ సవితారెడ్డి, ఏఈఓ నర్సింలు ఆయా గ్రామాల కార్యదర్శులు, ఆశ వర్కర్లు ఉన్నారు.

వాహనదారులు జాగ్రత్తలు పాటించాలి : సీఐ

కామారెడ్డిటౌన్, జనవరి 15(ఆంధ్రజ్యోతి): సంక్రాంతి సంబరాలు విషాదాలుగా మారకూడదని, చైనా మంజాలతో జరభద్రం అంటూ పోలీసులు హెచ్చరిస్తున్న కొందరు తమ ఆనందం కోసం ఇతరులకు హని కలిగించే పనులు చేస్తున్నారు. బుధవారం ఓ యువకుడి గొంతుతెగడంతో కామారెడ్డి పట్టణ సీఐ చంద్రశేఖర్‌రెడ్డి ఆధ్వర్యంలో ద్విచక్రవాహనాలకు ముందుభాగంలో తీగలు ఏర్పాటుచేస్తు వాహనదారులకు అవగాహన కార్యక్రమం చేపట్టారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గాలిపటాలు ఎగురవేసేందుకు వాడుతున్న దారాలతో ద్విచక్రవాహనాలపై వెళ్తన్న వారికి ఇబ్బందులు తలెత్తుతున్నాయని అన్నారు. దీంతో ద్విచక్రవాహనం ముందు భాగంలో ఇనుపతీగలను ఏర్పాటుచేయడంతో పాటు ఖచ్చితంగా హెల్మెట్ వేసుకుని వెళ్లెలా అవగాహన చేపట్టామని అన్నారు. మంజాలను ఎవరు కూడా రోడ్లపై పడేవిధంగా వదిలేయవద్దని, చైనామంజాలను వాడకూడదని తెలిపారు.చైనా మంజా వాడితే చట్టరిత్యాచర్యలు తీసుకుంటామని తెలిపారు.

రెడ్డిపేట్‌లో జాతీయ సైనిక దినోత్సవ వేడుకలు

రామారెడ్డి, జనవరి 15 (ఆంధ్రజ్యోతి): రామారెడ్డి మండలం రెడ్డిపేట్ గ్రామంలో లక్కాకుల భరత్ రెడ్డిపెట్ గ్రామ వాస్తవ్యుడు (ప్రస్తుతం బాన్సువాడ పోలీస్ స్టేషన్ న్లో విధులు నిర్వహిస్తున్నాడు) కానిస్టేబుల్ జాతీయ సైనిక దినోత్సవం ప్రత్యేకతను చాటుకున్నారు. రెడ్డిపేట్ గ్రామం నుంచి ఆర్మీలో ఒక్క సైనికుడు కూడా లేడు అనే సంకల్పంతో ఓ కార్యక్రమం ఏర్పాటుచేయాలనుకున్నాడు. బుధవారం గ్రామంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలో పరుగు పందెంను జాతీయ సైనిక దినోత్సవం పురస్కరించుకొని నిర్వహించారు. గ్రామం నుంచి దేశానికి సేవ చేసే సైనికులు తయారు కావాలనే ఉద్దేశంతో ఈకార్యక్రమాన్ని నిర్వహించారు.

దరఖాస్తుల పరిశీలనపై శిక్షణ

బీర్కూర్, జనవరి 15 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో బుధవారం పంచాయతీ కార్యదర్శులు, అంగన్‌వాడీ టీచర్లు, గ్రామ పంచాయతీ సిబ్బందికి శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఇందులో భాగంగా కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ, రైతు భరోసా తదితర ప్రభుత్వ పథకాల దరఖాస్తులను ఎలా స్వీకరించాలి. ఎలా పరిశీలించాలి అనే అంశాలపై ప్రత్యేక శిక్షణను వారికి ఇచ్చారు.


రెండు వాహనాలు ఢీకొని ఒకరి మృతి



మృతుడు లక్ష్మణ్

మద్నూర్, జనవరి 15 (ఆంధ్రజ్యోతి) : మద్నూర్ మండలం సోనాల రోడ్డుపై బుధవారం ఎదురెదురుగా వస్తున్న రెండు బైక్‌లు ఢీకొనడంతో లక్ష్మణ్ దేశాయ్ (39) అనే వ్యక్తి మృతి చెందినట్లు మద్నూర్ ఎస్సై విజయ్‌కొండ తెలిపారు. మృతి చెందిన వ్యక్తి గోజేగావ్ గ్రామానికి చెందిన వ్యక్తిగా గుర్తించామని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు వెల్లడించారు.

సినిమా గైడ్ కామారెడ్డి



కామారెడ్డి

శాంతి	- రోటి కపడా రోమాన్స్
దర్శన్	- పుష్ప-2
ప్రియా 70	- డాకు మహరాజ్
ప్రియా 35	- గేమ్ చేంజర్

బాన్సువాడ

మహేశ్వరి	- పుష్ప-2
వెంకటేశ్వర	- మ్యాక్స్

చికెన్ ధరలు



రకం	:	లైవ్	విత్‌స్కిన్	స్కిన్‌లెస్
సుగుణ (కిలో)	:	120	140	160
వెన్‌కాబ్(కిలో)	:	130	160	190

